
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
7
కృష్ణా జిల్లా వార్తలు
శనివారం 26 అక్టోబరు 2024





పరిటాలకు మహర్దశ

అమరావతి రైల్వేలైన్ రాకతో మారనున్న పరిటాల ముఖచిత్రం

- కార్గో టెర్మినల్ ఏర్పాటుకు కేంద్రం ఓకే
- రోడ్డు, జల, రైల్వే రవాణాకు ఇదే కీలకం
- రాష్ట్రంలోని పోర్టులకు అనుసంధానం
- లాజిస్టిక్ హబ్‌గా రూపాంతరం
- మూడేళ్లలో అభివృద్ధి పరుగులు

10

అమరావతి రైల్వేలైన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో పరిటాలకు మహర్దశ పట్టనుంది. రైలు, రోడ్డు, జల రవాణాకు సంబంధించిన భారీ కార్గో టెర్మినల్ ఏర్పాటుకు కేంద్రం ఓకే చెప్పడంతో ఈ ప్రాంతం మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్‌గా అభివృద్ధి చెందనుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును మూడేళ్లలోగా పూర్తి చేయాలన్న సీఎం చంద్రబాబు సంకల్పంతో త్వరలోనే ఈ అభివృద్ధి కల నెరవేరి, పరిటాల రూపురేఖలు మారనున్నాయి.

నిఘారింపు



జిల్లాలో భద్రత మరింత కట్టుదిట్టం

జిల్లాలో భద్రత మరింత కట్టుదిట్టం కానుంది. నేరాల అదుపునకు ప్రత్యేక చర్యల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా 45 వేల సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖ పూనుకుంది. వీటన్నింటినీ నేరుగా మంగళగిరిలోని డీజీపీ కార్యాలయానికి అనుసంధానించనుంది.

- 45 వేల సీసీ కెమెరాల ఏర్పాటుకు రంగం సిద్ధం
- ఒక్కో పోలీస్ స్టేషన్‌కు వందకుపైగా కెమెరాలు
- నేరుగా డీజీపీ కార్యాలయానికి అనుసంధానం
- ఒక్క అవనిగడ్డలోనే 8,850 కెమెరాలు



అవనిగడ్డ ప్రధాన సెంటర్‌లో సీసీ కెమెరాలు

అవనిగడ్డ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నేరాలు అరికట్టేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేస్తోంది. నేరాలను అరికట్టేందుకు 45 వేల సీసీ కెమెరాలను సిద్ధం చేస్తోంది. గ్రామస్థాయి నుంచి జిల్లా కేంద్రం వరకు జరిగే ప్రతి కదలికను రికార్డు చేసి.. నేరుగా మంగళగిరిలోని డీజీపీ కార్యాలయానికి వెళ్లేలా ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నారు. 2016-19 మధ్య ఈ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ వైసీపీ హయాంలో పర్యవేక్షణ లోపించింది.దీంతో సీసీ కెమెరాలు పనిచేయకుండా పోయాయి. కెమెరాల పర్యవేక్షణ కట్టుదిట్టంగా ఉంటే నేరాలను అరికట్టడంతో పాటు నిందితులను త్వరగా అరెస్టు చేసే అవకాశం ఉంటుందని భావించిన పోలీసులు ఈ మేరకు నిఘా వ్యవస్థను కట్టుదిట్టం చేయడానికి శ్రీకారం చుట్టారు.

నిరంతర పర్యవేక్షణతో..

జిల్లావ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్‌కు వందకుపైగా సీసీ కెమెరాలు అందజేశారు. వీటిని స్థానిక పోలీస్ స్టేషన్లలో భారీ మానిటర్లకు అనుసంధానం చేశారు. ప్రధాన రహదారులు, హైవేలపై మ్యాట్రిక్ సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన ఈ కెమెరాలను జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్ల నుంచి పర్యవేక్షిస్తారు. అయితే, ఇప్పటివరకు ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న కెమెరాలే పోలీసు శాఖకు దిక్కవుతున్నాయి. తాజాగా పోలీసు శాఖ నుంచి మ్యాట్రిక్ సంస్థకు అనుసంధానించటం ద్వారా ఎప్పటికప్పుడు గల్లీలో జరిగే కదలికలు కూడా నేరుగా డీజీపీ కార్యాలయం గుర్తించే వెసులుబాటు కల్పిస్తున్నారు.

అవనిగడ్డలో 8,850 కెమెరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఐజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అవనిగడ్డ సబ్ డివిజన్‌లో 8,850 కెమెరాలను మంగళగిరిలోని కార్యాలయానికి అనుసంధానించేలా పోలీసు శాఖ ప్రతిపాదనలు రూపొందించింది. ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రధాన కూడళ్లలో, వ్యాపార సముదాయాలు, రద్దీ ప్రదేశాల్లో 625 కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పోలీసు స్టేషన్ల ద్వారా పర్యవేక్షిస్తున్నారు. తాజాగా 8,850 కెమెరాలు పోలీసు పర్యవేక్షణలోకి రావటంతో జిల్లాలో భద్రత మరింత పెరిగే అవకాశం ఏర్పడింది.

వైసీపీ హయాంలో పడకేసిన నిఘా

2016-19 మధ్య జిల్లావ్యాప్తంగా పోలీసు శాఖ పెద్దసంఖ్యలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ల ద్వారా పర్యవేక్షించే ఏర్పాట్లు చేసింది. 2019లో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ఈ కెమెరాలను నిర్లక్ష్యంగా వదిలేసింది. దీంతో అనేకచోట్ల నేరాలు జరిగినప్పటికీ వాటికి పాల్పడింది ఎవరన్నది పోలీసు శాఖకు కష్టంగా మారింది. 2020, నవంబరు 21న అవనిగడ్డలో ప్రముఖ వైద్యుడు శ్రీహరిరావును గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేయగా, పోలీసు శాఖ ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించే అవకాశం ఉంటుందని అందరూ భావించారు. అయితే, హత్య జరిగిన రోజు అక్కడి సీసీ కెమెరాలు పని చేయకపోవటంతో ఈ కేసు మిస్టరీగానే మిగిలింది. అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో భారీ దొంగతనాలు జరిగినప్పటికీ ఆ కేసులు ఛేదించడం కష్టంగా మారింది. అయితే, టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉన్నతాధికారులు సీసీ కెమెరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటంతో ఇటీవల మిగతా 8లో..

దసరాలో ప్రైవేట్ సిబ్బంది చేతివాటం

8

20న సాగునీటి సంఘాల ఎన్నికలు

10



శివగంగ డ్రెయిన్‌లో గుర్రపుడెక్క

కాల్వల ఆధునికీకరణ

జిల్లాలో సాగునీటి కాల్వలు, డ్రెయినేజీల ఆధునికీకరణ సందిగ్ధంగా మారింది. ఈ పనులపై ఇప్పటినుంచే ప్రణాళికలు తయారుచేసి ప్రభుత్వ ఆమోదానికి పంపాల్సి ఉండగా, నీటిపారుదల శాఖలో అధికారుల బదిలీలు అడ్డుగా మారాయి. వైసీపీ హయాంలో జరగని పనులు కూటమి ప్రభుత్వం రాకతో ప్రారంభమవుతాయనుకున్న ఆశలు కూడా అడియాసలుగా మిగులుతున్నాయి.

ఎప్పటికో..

జిల్లాలో సందిగ్ధంగా పనులు

- ఈ ఏడాదైనా చేపట్టాలని రైతుల వేడుకోలు
- ఏటా పనుల ఖరారుకు నెలల తరబడి జాప్యం
- ప్రశ్నార్థకంగా ఆ ఎనిమిది అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల నిర్మాణం
- నీటితీరువా వసూలును బట్టే పనులు

ఇంకా అంచనాలు సిద్ధం చేయని అధికారులు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : ఈ ఏడాది జనవరి నుంచే అధికారులు, రాజకీయ నాయకులు ఎన్నికల పనుల్లోకి నిమగ్నమయ్యారు. కోడ్ కూడా అమల్లోకి రావడంతో జిల్లాలోని కాల్వల ఆధునికీకరణ పనులకు అంచనాలు తయారుచేసి పంపినా ఆమోదం లభించలేదు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడే నాటికి ఖరీఫ్ ప్రారంభమైంది. గత వేసవిలో నిధులు విడుదల కాకపోవడంతో పనులు చేయడానికి అవకాశం లేకుండాపోయింది. కాగా, కాల్వల నిర్వహణ పనులకు ఈ ఏడాది జిల్లాకు కేవలం రూ.26 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో కాల్వల్లో పేరుకు పోయిన గుర్రపుడెక్క, తూడు, నాచులను తొలగించాలని మాత్రమే అంచనాలు రూపొందించారు.

అవుట్‌ఫాల్ స్లూయిస్ గేట్ల నిర్మాణం ఎప్పటికో

అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు, నాగాయలంక మండలాల్లోని ప్రధాన డ్రెయిన్లపై అవుట్‌ఫాల్ స్లూయిస్ గేట్లు ఎనిమిది ఉన్నాయి. పొలాల నుంచి మురుగు సముద్రంలోకి వెళ్లేందుకు, సముద్రపు పోటు సమయంలో ఉప్పునీరు డ్రెయిన్ల ద్వారా పొలాల్లోకి చొచ్చుకురాకుండా గతంలో వీటిని నిర్మించారు. పాలకాయతిప్ప, హంసలదీవి, నాలి, పాతఉపకాలి, గుల్లలమోద తదితర ప్రాంతాల్లోని అవుట్‌ఫాల్ స్లూయిస్‌లు పూర్తిగా పాడైపోయాయి. వీటిని పునఃనిర్మించాలని కొన్నేళ్లుగా రైతులు డిమాండ్ చేస్తున్నారు. డ్రెయినేజీల ద్వారా ఉప్పునీరు పంట పొలాల్లోకి చొచ్చుకురావడంతో మూడేళ్ల కిందటి వరకు కోడూరు మండలంలోని ఊటగుండం, హంసలదీవి, దింటిమెరక తదితర ప్రాంతాల్లో రైతులు వరి సాగుచేయలేదు. ఈ ఏడాదీ ఇదే పరిస్థితి నెలకొంది. గుడివాడ డ్రెయినేజీ విభాగ కార్యాలయంలో నాలుగేళ్లుగా ఈ అవుట్‌ఫాల్ స్లూయిస్‌లకు సంబంధించిన అంచనాలు తయారవుతూనే ఉన్నాయి. కృత్తివెన్ను మండలం పెదలంక డ్రెయిన్ 3.23 కిలోమీటర్ వద్ద అవుట్‌ఫాల్ స్లూయిస్ నిర్మాణానికి రూ.40 కోట్లతో అంచనాలు రూపొందించారు. టెండర్ ప్రక్రియ దాదాపు పూర్తయింది. కానీ, ఈ పనులు మాత్రం చేయడం లేదు.

బందరు కాల్వ, రామరాజుపాలెం చానల్ పనులు చేసేనా..

ప్రకాశం బ్యారేజీ నుంచి ప్రారంభమై గిలకలదిండి వరకు 72 కిలోమీటర్లకు పైగా బందరు పంటకాల్వ ఉంది. దీంతో పాటు అప్పర్ మిగతా 8లో..



లిఫ్ట్ ప్లీజ్..!

దుర్గగుడిలో గందరగోళంగా లిఫ్టుల ఆపరేషన్

- నిత్యం ఏడో అంతస్థు వరకు ఆపరేషన్
- రద్దీ రోజుల్లో మాత్రం ఐదో అంతస్థులోనే బ్రేక్
- మండిపడుతున్న వృద్ధులు, దివ్యాంగ భక్తులు
- ఓ పద్ధతి లేకపోవడంతో తోపులాటలు

ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులు లిఫ్టు కోసం నానా పాట్లు పడుతున్నారు. టికెట్ కొనుగోలు చేసి దర్శనానికి వెళ్లడానికి వచ్చిన భక్తులకు లిఫ్టు ఎక్కాక సెక్యూరిటీ సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఏడో అంతస్థుకు లిఫ్ట్ వెళ్లదని ఐదో అంతస్థులో దింపేస్తుండటంపై భక్తులు మండిపడుతున్నారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులను మహామండపం నుంచి కొండపైకి తీసుకెళ్లే లిఫ్టులు ఏ రోజు ఎలా పనిచేస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. భక్తుల కోసం ఏర్పాటుచేసిన లిఫ్టులను అధికారులు సొంత ప్రణాళికలతో పనిచేయిస్తున్నారు. నిత్యం ఏడో అంతస్థు వరకు వెళ్లాల్సిన లిఫ్టులు రద్దీ ఉన్న సమయాల్లో ఐదో అంతస్థులోనే ఆగిపోతున్నాయి. దీంతో వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారు.

రద్దీ ఉంటే ఐదులోనే..

దుర్గమ్మ దర్శనానికి భక్తులు రెండు విధాలుగా వస్తుంటారు. కొంతమంది ఘాట్‌రోడ్డు మీదుగా వెళ్తారు. ఇక్కడ ఓం మలుపు దాటాక ఉన్న క్యూలో నుంచి దర్శనానికి వెళ్తారు. ఇంకొందరు కనకదుర్గానగర్ వైపు నుంచి వెళ్తారు. మహామండపం మెట్ల పక్కన ఉన్న క్యూల నుంచి దర్శనానికి వెళ్తుంటారు. రూ.500 టికెట్లు తీసుకున్న భక్తులు మహామండపానికి రెండోవైపు ఉన్న లిఫ్టుల నుంచి దర్శనానికి వెళ్తుంటారు. ఇక్కడ మూడు లిఫ్టులు ఉన్నాయి. వాటిని ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఆపరేట్ చేస్తుంటారు. మూడింటిలో ఒక లిఫ్టును ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు ఉపయోగిస్తారు. మిగిలిన రెండింటినీ భక్తుల కోసం ఉపయోగిస్తున్నారు. ఈ లిఫ్టుల వద్దకు దర్శనం టికెట్లు ఉన్న భక్తులను అనుమతిస్తారు. ఇందుకోసం మహామండపం ప్రవేశద్వారం వద్ద ఒక చెకింగ్ పాయింట్ ఉంటుంది. ఇక్కడి సెక్యూరిటీ సిబ్బంది టికెట్లు ఉన్నవారిని లిఫ్టుల వద్దకు అనుమతిస్తారు. లిఫ్టుల ముందున్న క్యూ వద్ద మరో సెక్యూరిటీ ఉంటారు. వాస్తవానికి ఈ మూడు లిఫ్టులను ఏడో అంతస్థు వరకు నడుపుతారు. కొన్నిసార్లు నాలుగు, ఐదు అంతస్థుల్లో ఆపుతారు. నాల్గో అంతస్థులో దేవస్థాన కార్యాలయం నడుస్తోంది. అమ్మవారికి విరాళాలు ఇవ్వాలనుకున్న వారు కొంతమంది ఇక్కడ దిగుతారు. ఐదో అంతస్థులో పూజాసామాగ్రి విక్రయశాలలు ఉన్నాయి. కొబ్బరికాయలు, చీరలు, గాజులు కొనాలనుకున్నవారు ఈ అంతస్థులో దిగుతారు. ఇక్కడి నుంచే దర్శనానికి క్యూలు ఉన్నాయి. దుర్గమ్మ దర్శనానికి మామూలు రోజుల్లో 20 వేల నుంచి 30 వేల మంది వస్తుంటారు. ఆది, మంగళ, శుక్రవారాల్లో 40 వేల నుంచి 50 వేల వరకు

మిగతా 8లో..

ఉచితం మాటున అనుచితం

ఉచిత ఇసుక గాడి తప్పుతోంది. సామాన్యులకు మేలు చేసేందుకు ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని తీసుకు రాగా, కొందరు అధికార పార్టీ నాయకుల కారణంగా ఆ ఉద్దేశం నెరవేరడం లేదు. నందిగామ నియోజకవర్గంలో షాడో ఎమ్మెల్యేగా పేరొందిన ఓ నాయకుడి కనుసన్నల్లో మునేరు వాగుపై ఉన్న రీచ్‌ల్లో యథేచ్ఛగా యంత్రాలతో ఇసుక తవ్వుకుపోతున్నారు. లోడింగ్ కాంట్రాక్టర్లకు అధికారికంగా అప్పగించకముందే ఇసుక అనధికారికంగా తరలిస్తున్నారు.



అనిగండ్లపాడులో ఇసుక అక్రమ తవ్వకాలు

నందిగామ నియోజకవర్గంలో ఇసుక దందా

అనుమతులిచ్చింది ట్రాక్టర్లకు..
తరలిస్తున్నది లారీల్లో..

- రాత్రివేళ జోరుగా అక్రమ తవ్వకాలు
- 30 టన్నుల లారీ రూ.12 వేలు
- అధికార పార్టీ షాడో ఎమ్మెల్యేనే సూత్రధారి
- గతంలో స్టాక్‌పాయింట్లలో ఇసుక స్వాహా
- అమ్ముకున్న ఇసుక విలువ రూ.9 కోట్లు

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : సామాన్యుడిపై ఇసుక భారాన్ని తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇసుకపై సీనరేజితో పాటు డీఎంఎఫ్ (డిస్ట్రిక్ మినరల్ ఫండ్) వంటి వాటన్నింటినీ రద్దు చేసింది. ఇవన్నీ వసూలు చేస్తే టన్నుకు రూ.88 చొప్పున ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. కానీ, ప్రజలపై ఎలాంటి భారం మోపకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం వీటిని రద్దు చేసింది. ట్రాక్టర్ల ద్వారా సొంత అవసరాలకు ఇసుకను ఉచితంగా తరలించుకోవచ్చని పేర్కొంది. లారీల ద్వారా ఇసుక తరలింపు మాత్రం ప్రభుత్వ అనుమతి మేరకే జరగాల్సి ఉంటుంది. కానీ, నందిగామ నియోజకవర్గంలో లారీల మిగతా 8లో..

ప్రాణాలు పోతున్నా..

వీఐపీ కారిడార్‌లో ప్రమాదకరంగా ప్రైవేట్ హోర్డింగ్స్.. చర్యలు శూన్యం



8లో



దసరా ఉత్సవాల్లో..
ప్రైవేటు సిబ్బంది చేతివాటం!

- ఐదువేల లడ్డూలకు తేలని లెక్కలు
- భక్తుల నుంచి గూగుల్, ఫోన్ పే ద్వారా నగదు చెల్లింపులు
- సిబ్బందే తిరిగి చెల్లించాలన్న దుర్గగుడి అధికారులు
- లబోదిబో మంటున్న ఆలయ సిబ్బంది

వన్‌టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : దుర్గామల్లేశ్వర దేవస్థానంలో ఇటీవల జరిగిన దసరా ఉత్సవాల్లో లడ్డూ ప్రసాదం కౌంటర్లలో విధులు నిర్వహించిన ప్రైవేటు సిబ్బంది చేతివాటంపై వివాదం నెలకొంది. లడ్డూలు కొనుగోలు చేసిన భక్తులకు టిక్కెట్లు ఇవ్వకుండా తమ ఫోన్‌లకు రుసుమును గూగుల్ పే, ఫోన్ పే చేయించుకున్నారు. సుమారు 5 వేల లడ్డూలు తగ్గినట్టు దీంతో దేవస్థానం అధికారుల లెక్కల్లో తేలడంతో ఆ మొత్తం డబ్బులను నాడు విధుల్లో ఉన్న సిబ్బంది చెల్లించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నట్టు సమాచారం. దసరా ఉత్సవాల్లో ప్రసాదం కౌంటర్లు, కేశఖండనశాల టిక్కెట్ల కౌంటర్లను దేవస్థానం అధికారులు కరూర్ వైశ్యా బ్యాంక్‌కు అప్పగించారు. బ్యాంకు అధికారులు సిబ్బందిని నియమించేందుకు వన్‌టౌన్‌కు చెందిన దుర్గా సప్లయ్ సంస్థకు అప్పగించారు. ఈ సంస్థ ఉత్సవాల్లో ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో పనిచేసేందుకు 90 మందిని నియమించింది. లడ్డూ కౌంటర్లలో సిబ్బంది భక్తులకు టిక్కెట్లు ఇవ్వకుండా కొందరి నుంచి నగదు, మరికొందరి నుంచి గూగుల్ పే, ఫోన్ పే చేయించుకుని లడ్డూలు విక్రయించారు. ఈ విధంగా ఉత్సవాల మొదటి రెండు రోజులో జరిగినట్టు సమాచారం. దీనిపై పలువురు భక్తులు సిబ్బందిని ప్రశ్నించగా, కంప్యూటర్ పనిచేయటం లేదని సమాధానం చెప్పారు. అనుమానం వచ్చిన భక్తులు విషయాన్ని అదేరోజున అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో ఉత్సవాలు ముగిసిన తరువాత ప్రసాదం లెక్కింపులో లడ్డూల సంఖ్య తగ్గిన వ్యవహారం బయటపడింది. సంబంధిత విభాగం అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఆరు లడ్డూల బాక్సులు సుమారు 200, సింగిల్ లడ్డూలు సుమారు 3వేలు తగ్గినట్టు గుర్తించారు. కౌంటర్ల వద్ద లడ్డూ ప్రసాదం పర్యవేక్షించిన దేవస్థానం సిబ్బందే బాధ్యత వహించాలని, తగ్గిన లడ్డూల ధరను వారే చెల్లించాలని అధికారులు సూచించడంతో సిబ్బంది లబోదిబోమంటున్నారు. తమకు ఎలాంటి సంబంధం లేకపోయినా డబ్బులు ఎలా కడతామంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు సిబ్బందిని నియమించిన దుర్గా సప్లయ్ సంస్థ నుంచి కాని, సంస్థ సిబ్బంది నుంచి గాని రికవరీ చేయాలని వారు కోరుతున్నారు.


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఈవో శ్రీరామ వరప్రసాద్

మోపిదేవిలో నాగుల చవితికి ఏర్పాట్లు

మోపిదేవి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో నవంబరు 5న జరిగే నాగుల చవితి పర్వదినం విజయవంతమయ్యేందుకు అన్ని శాఖల ఉద్యోగులు సహకరించాల్సిందిగా ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. ఏర్పాట్లపై శుక్రవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖల ఉద్యోగులతో సమీక్షా సమావేశం జరిగింది. నాగుల చవితి పర్వదినం పురస్కరించుకుని లక్ష మందికిపైగా భక్తులు విచ్చేస్తారని అంచనా ఉందన్నారు. తెల్లవారుజాము 2.30 గంటలకు నాగపుట్ట వద్ద ప్రత్యేకపూజలు జరిపి 3 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నట్టు ఈవో తెలిపారు. గుంటూరు, బాపట్ల జిల్లాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. భక్తులకు స్వామివారి దర్శనం సత్వరమే కలిగేలా ప్రత్యేక క్యూ లైన్లు, భక్తుల వాహనాలను పార్కింగ్ ఏర్పాట్లు చేయనున్నట్టు చల్లపల్లి సీఐ ఈశ్వరరావు తెలిపారు. తహసీల్దార్ ఎం.శ్రీవిద, ఎంపీడీవో స్వర్ణభారతి, ఈవోపీఆర్డి సుందరి, విద్యుత్ శాఖ ఏఈ పాండురంగారావు, మోపిదేవి ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


కొండపావులూరులో తమ శాఖకు కేటాయించిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆయుష్ కమిషనర్ రాజేంద్రకుమార్, కలెక్టర్ బాలాజీ

ఆయుష్ శాఖ స్థల పరిశీలన

- 29న పీఎం వర్చువల్‌గా శంకుస్థాపన?

గన్నవరం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : గన్నవరం మండలం కొండపావులూరు సర్వేనెంబర్ 6లో ఆయుష్ శాఖకు టీడీపీ హయాంలో 25 ఎకరాలు కేటాయించారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ భూమి గురించి పట్టించుకోలేదు. మళ్లీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆయుష్ శాఖకు కేటాయించిన భూమికి సంబంధించి ఆరాతీసి అక్కడ సెంట్రల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా అండ్ నేచురోపతి(సీఆర్ఐవైఎన్) ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఈ నెల 29న యోగా అండ్ నేచురోపతి డే సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారని అధికారులు భావించారు. దీంతో శుక్రవారం ఆయుష్ కమిషనర్ రాజేంద్రకుమార్, కలెక్టర్ డీకే బాలాజీలు రెవెన్యూ, పీఆర్, ఆర్అండ్‌బీ, విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి శాఖకు కేటాయించిన ప్రాంతాన్ని పరిశీలించారు. సర్వే నెంబర్ 6లోని పాతాళి గట్టు 35 ఎకరాల్లో ఉండగా.. దానిలో 25 ఎకరాలు ఆయుష్‌కు కేటాయించారు. అయితే ఈ ప్రాంతం ఎత్తుగా ఉందని, సీఆర్ఐవైఎన్ వర్చువల్ శంకుస్థాపన సాధ్యపడుతుందా లేదా అని అధికారులు చర్చించారు. విజయవాడలో చేస్తే బాగుంటుందా లేక ఇక్కడే చేయాలా అనే సందిగ్ధంలో ఉన్నట్టు తెలిసింది. శనివారం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఈ ప్రాంతాన్ని పరిశీలించేందుకు రానున్నారు. మంత్రి పరిశీలన చేసి తుది ప్రకటన చేస్తారని సమాచారం. తహసీల్దారు శివయ్య, ఆర్అండ్‌బీ ఈఈ సూరిశెట్టి లోకేశ్వరరావు, పంచాయతీరాజ్ ఈఈ సుధాకర్, డీఈ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ డీఈ డి.బలరాం, ఏఈ శ్రీహరి, విద్యుత్ శాఖ ఏడీ రామ్మూర్తి నాయుడు, ఏఈ వెంకటరాజు, పీఆర్ఏఈ బాసు, మండల సర్వేయర్ మాధవరావు, వీఆర్వో గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ స్వర్ణకారుల సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు

అమరావతి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మరో బీసీ కులానికి కొత్తగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఏపీ స్వర్ణకార సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్‌ను సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం, 2001 కింద రిజిస్టర్ చేయాలని ఆదేశాలిస్తూ బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి పోలా భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే ఉన్న 56 బీసీ కార్పొరేషన్లతో పాటు ఈ కార్పొరేషన్ స్వర్ణకారుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీకి సంబంధించిన వివరాలను ప్రత్యేకంగా విడుదల చేస్తారు.

ప్రాణాలు పోతున్నా..



(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

విజయవాడ నగర పరిధిలో, వెలుపల ప్రవేశమార్గాల దిగువన భారీ సంఖ్యలో హోర్డింగ్స్ వెలిశాయి. వీటిలో చాలావరకు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసినవే కావడం గమనార్హం. కేంద్ర మార్గదర్శకాలకు భిన్నంగా జాతీయ రహదారి మార్జిన్‌కు అత్యంత సమీపంలో హోర్డింగ్స్ ఏర్పాటు జరిగాయి. ఈ విషయంలో కేంద్ర రవాణామంత్రిత్వశాఖ నిబంధనలు బేఖాతరు చేయటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



- వీఐపీ కారిడార్‌లో ప్రమాదకరంగా హోర్డింగ్స్
- కేంద్ర రవాణాశాఖ నిబంధనలు బేఖాతరు!
- ప్రమాదాలు జరుగుతున్నా నిర్లిప్తత
- నోటీసులిచ్చి ఏళ్లు కావస్తున్నా చర్యల్లేవు

వీఐపీ కారిడార్‌లో ప్రమాదాలెన్నో..

ఎన్‌హెచ్-16పై వీఐపీ కారిడార్‌లో చాలాకాలంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రామవరప్పాడు రింగ్, ఎనికేపాడు, నిడమానూరు, కేసరపల్లి, గన్నవరంల వద్ద పెద్దసంఖ్యలో ప్రమాదాలు జరగటంతో పాటు ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాల్లో కూడా ప్రమాదాలపై సీరియస్‌గా చర్చలు జరుగుతున్నాయి. బ్లాక్ స్పాట్స్ మీద పెట్టిన దృష్టి.. హోర్డింగ్స్‌ల నుంచి పొంచి ఉన్న ప్రమాదాలపై మాత్రం సారించటం లేదు.

నిబంధనలు అతిక్రమించి..

కేంద్ర నిబంధల ప్రకారం.. 100 మీటర్ల లోపు హోర్డింగులు ఏర్పాటు చేయకూడదు. జాతీయ రహదారులైనా, జంక్షన్లు అయినా, ఫ్లై ఓవర్లయినా సరే ఇదే నిబంధన వర్తిస్తుంది. విజయవాడ మీదుగా వెళ్లే ఎన్‌హెచ్-16 వెంబడి, ఎన్‌హెచ్-65లపై నిబంధనలు అతిక్రమించి హోర్డింగులు ఏర్పాటుచేశారు. ఎన్‌హెచ్-16 వెంబడి వీఐపీ కారిడార్‌లో గన్నవరం నుంచి రామవరప్పాడు రింగ్ వరకు పోల్ హోర్డింగ్స్ పెద్ద సంఖ్యలో హైవే పక్కన ఏర్పాటయ్యాయి. రామవరప్పాడు రింగ్ రోడ్డు నుంచి కనకదుర్గవారధి వరకు భవనాలపై ఉన్నాయి. ఎన్‌హెచ్-65 వెంబడి నగరంలో ఎక్కువగా హైవే వెంబడి ఉన్న భవనాలపై హోర్డింగ్స్ ఏర్పాటు జరిగాయి. ప్రధానంగా వీఐపీ కారిడార్‌లో గన్నవరం నుంచి రామవరప్పాడు వరకు ఎన్‌హెచ్-16కు అత్యంత సమీపంలో భారీ సంఖ్యలో హోర్డింగ్స్ ఏర్పాటు జరిగాయి. చాలా వరకు నిబంధనలు అతిక్రమించినా ఎన్‌హెచ్ అధికారులు దృష్టి సారించటం లేదు.

తొలగించాలని నోటీసులు ఇచ్చినా..

విజయవాడ డివిజన్ అధికారులు 2016-17 సంవత్సరంలో ఎన్‌హెచ్-16, ఎన్‌హెచ్-65ల వెంబడి హోర్డింగ్స్‌పై పరిశీలన చేశారు. భారీ సంఖ్యలో హోర్డింగ్స్‌ను గుర్తించి వాటి తొలగింపునకు రంగం సిద్ధం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలకు నోటీసులు కూడా ఇవ్వటం జరిగింది. ఆ తర్వాత కార్పొరేట్ అవుట్‌డోర్ ఏజన్సీలు, బడా ప్రైవేటు వ్యక్తులు ఎన్‌హెచ్ అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి తాత్కాలికంగా చర్యలు వాయిదా వేయించారు. అయితే ఇప్పటి వరకు అనధికార హోర్డింగ్స్‌పై ఎలాంటి చర్యలు లేవు. హైవేల వెంబడి హోర్డింగ్స్ ఏర్పాటుపై కేంద్రం సీరియస్ అవుతున్నా ఎన్‌హెచ్ అధికారుల్లో చలనం రావటం లేదు. కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ అధికారులు అనధికార హోర్డింగ్స్ తొలగించాల్సిందిగా ఎన్‌హెచ్ అధికారులందరికీ 2020లో ఆదేశాలు జారీ చేశారు. అయితే కార్పొరేట్ అవుట్ డోర్ యాడ్ ఏజన్సీలు, ప్రైవేటు వ్యక్తులు ఎన్‌హెచ్ అధికారులపై ఒత్తిళ్లు తీసుకు వచ్చారు. ఈ వ్యవహారంలో భారీ ఎత్తున ముడుపులు చేతులు మారాయన్న ఆరోపణలు కూడా వచ్చాయి.

- కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్‌హెచ్ ప్రాంతీయ కార్యాలయ అధికారులకు కూడా అనధికార హోర్డింగ్‌లను తక్షణం తొలగించాల్సిందిగా ఆదేశాలు ఇవ్వటం జరిగింది. విజయవాడలో హైవే పక్కనే ఎన్‌హెచ్ ప్రాంతీయ కార్యాలయం ఉంది. పబ్లిక్‌గా హోర్డింగులు కనిపిస్తున్నా ఆర్వో కార్యాలయ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. కేంద్ర రవాణా నిబంధనల ప్రకారం కమర్షియల్ అడ్వర్‌టైజ్‌మెంట్ హోర్డింగ్స్‌పై 80 శాతం మాత్రమే వాటి ప్రకటనలు ఉండాలి. మిగిలిన 20 శాతం ప్రజలకు సూచనలు చేస్తున్న సమాచారం ఉండాలి. ఈ నిబంధనలు ఎక్కడా అమలు కావటం లేదు. ఇప్పటికైనా ఎన్‌హెచ్ అధికారులు వీఐపీ కారిడార్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న హోర్డింగ్స్ తొలగింపునకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గుర్రపుడెక్కతో గృహోపకరణాలు

- అసోం నిపుణులతో నాలుగు నెలల శిక్షణ
- తొలిసారి చిన్నాపురంలో వస్తువుల తయారీ
- కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ వెల్లడి

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపరచుకోవడానికి హస్తకళలు దోహదపడతాయని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. బందరు మండలం చిన్నాపురం ఎస్సీ కాలనీలో ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ, లేపాక్షి హస్తకళల సహకారంతో గుర్రపుడెక్కతో గ్రామీణ మహిళలకు నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డ్రెయిన్లలో గుర్రపుడెక్క, తూటుకాడ నిండిపోవడంతో ప్రవాహానికి అవరోధంగా మారి రైతులకు ఇబ్బందికరంగా ఉంటోందని, కోట్లాది రూపాయల వ్యయంతో గుర్రపుడెక్కను తొలగించాల్సి వస్తోందన్నారు. ఇలా పారేసే గుర్రపుడెక్కను కళాకృతుల తయారీకి వినియోగించవచ్చని, ఈ దిశగా చిన్నాపురంలో మహిళలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. జిల్లాలో వినూత్నరీతిలో తొలిసారి ఈ తరహా శిక్షణ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందుకు అసోం నుంచి అనుభవజ్ఞులైన రిసోర్సుపర్సన్లను పిలిపించామన్నారు. ప్లాస్టిక్ యుగంలో పర్యావరణానికి హానికరంగా ఉంటోందని, ఎకో ఫ్రెండ్లీగా విరివిగా లభించే గుర్రపుడెక్కను కళాకృతుల తయారీకి వినియోగిస్తున్నామన్నారు. మహిళలు ఇక్కడ తయారు చేసిన వస్తువులను లేపాక్షి ఎంపోరియంల ద్వారా విక్రయిస్తామని, దీనివల్ల ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. లేపాక్షి హస్తకళల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.విశ్వ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో 20 లేపాక్షి షోరూంలు ఉన్నాయని, వీటిల్లో ఇమిటేషన్ జ్యూయలరీ, కలంకారీ దుస్తులతో పాటు ఇలాంటి హస్తకళల ఆకృతులను షాపుల్లో విక్రయిస్తామన్నారు. మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, చిన్నాపురం సర్పంచ్ గోపాలరావు, అసోం జాతీయ పురస్కార గ్రహీత రీటాదాస్, పంకజ్ రేఖ, విపుల్‌కులేటి, పరిశ్రమల శాఖ జీఎం ఆర్.వెంకట్రావు, చేనేత జౌళిశాఖ ఏడీ సాయిప్రసాద్, లేపాక్షి హస్తకళల మేనేజర్ సురేష్, తహసీల్దార్ మధుసూదనరావు తదితరులు మాట్లాడారు.


గుర్రపుడెక్కతో గృహోపకరణాల తయారీ విధానాన్ని కలెక్టర్ బాలాజీకి వివరిస్తున్న అసోం ట్రైనర్ రీటా దాస్

వినూత్నంగా గుర్రపుడెక్కతో వస్తువుల తయారీ

- జాతీయ అవార్డు గ్రహీత, అసోం కళాకారిణి రీటాదాస్



అసోంలో వినూత్నంగా గుర్రపుడెక్కతో నిత్య జీవితంలో ఉపయోగించే వస్తువులను తయారు చేస్తున్నాం.. వీటికి మార్కెటింగ్ బాగా ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిలుపు మేరకు నాలుగు నెలల పాటు చిన్నాపురంలో ఉంటూ మహిళలకు శిక్షణ ఇవ్వనున్నాం. ఇప్పటి వరకు ఆరు రాష్ట్రాల్లో మహిళలకు ఈ తరహా శిక్షణ ఇచ్చాం. విదేశాల్లో పర్యావరణ హితంగా ఉండే గుర్రపుడెక్కతో చేసిన వస్తువుల కొనుగోళ్లు పెరిగాయి. గతంలో జనపనార, అరటినారతో వస్తువులు తయారు చేసేవారం. ఏ విధమైన పెట్టుబడి లేకుండా లభించే గుర్రపుడెక్కతో వస్తువుల తయారీలో శిక్షణ ఇచ్చేందుకు అసోం నుంచి పంకజ్‌రేఖ, విపుల్‌కులేటి కూడా వచ్చారు. ప్రజలు చైతన్యవంతులై హస్తకళలను ప్రోత్సహించాలి.

ఉపాధి చీఫ్ విజిలెన్స్ అధికారిగా అడిషనల్ ఎస్పీ

అమరావతి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో చీఫ్ విజిలెన్స్ అధికారి(సీవీఓ)గా అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారిని నియమిస్తూ గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజిలెన్స్ అధికారిగా పోలీసు అధికారిని నియమిస్తామని ఇప్పటికే స్పష్టం చేశారు. దాని ఆధారంగా ఇప్పుడు ఉత్తర్వులు జారీ అయ్యాయి. అడిషనల్ ఎస్పీ భవానీ హర్షను డిప్యూటేషన్‌పై నియమిస్తూ ఆదేశాలిచ్చారు.

సోషల్ ఆడిట్ డైరెక్టర్‌గా శ్రీకాంత్

అమరావతి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో సామాజిక తనిఖీ విభాగానికి రాష్ట్ర డైరెక్టర్‌గా శ్రీకాంత్ గొన్నాబత్తులను నియమిస్తూ గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన మూడేళ్ల పాటు పదవిలో ఉంటారు. ఉపాధి హామీ పథకంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలోని పలు పథకాలకు సంబంధించి పనులను తనిఖీ చేసి అవినీతికి పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకు సోషల్ ఆడిట్ విభాగం సిఫార్సు చేస్తుంది.


శిథిలమైన నాగాయలంక అవుట్‌ఫాల్ గేట్లు

కాల్వల ఆధునికీకరణ ఎప్పటికో..

(7వ పేజీ తరువాయి)

పుల్లేరు, రామరాజుపాలెం చానల్ ఆధునికీకరణ పనులు చేసేందుకు రూ.697.20 కోట్లతో అంచనాలు తయారుచేసి గతంలో ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఈ పనులపై గత ప్రభుత్వం కొన్ని అభ్యంతరాలు తెలిపింది. వీటిని నీటిపారుదల శాఖ అధికారులు సరిచేస్తున్నారు. ఈ మూడు కాల్వల పనులు ఈ ఏడాదైనా చేయాలని రైతులు కోరుతున్నారు.

లజ్జబండ డ్రెయిన్ పనులు ఓకే

పెడన నియోజకవర్గంలోని గూడూరు పీహెచ్‌సీ వద్ద నుంచి ప్రారంభమై గూడూరు, పెడన, బందరు, బంటుమిల్లి మండలాల్లోని పొలాలను ముంపు నుంచి కాపాడే లజ్జబండ డ్రెయిన్ బందరు మండలం కానూరు-పెదపట్నం మధ్య సముద్రంలో కలుస్తుంది. ఈ డ్రెయిన్ నిడివి 24 కిలోమీటర్ల దూరం ఉండగా, ఏడో కిలోమీటర్ నుంచి 20వ కిలోమీటర్ వరకు పూడికతీత, ఇరువైపులా గట్లు బలోపేతం, ఇతర పనులను ఈ ఏడాది రూ.7 కోట్లతో చేశారు. ఈ డ్రెయిన్‌కు అనుబంధంగా ఉన్న ఇసుకపల్లి, వడ్లమన్నాడు డ్రెయినేజీల పనులను మాత్రం తూతూమంత్రంగా చేసి సరిపెట్టారు.

నిధుల్లో కోత

జిల్లాలో ప్రధాన డ్రెయిన్లు, సాగునీటి కాల్వల నిర్వహణ పనుల నిమిత్తం 2022-23 సంవత్సరంలో రూ.50.87 కోట్లు కేటాయించారు. ఇందులో డ్రెయిన్ల పనులకు రూ.17.25 కోట్లు కేటాయించారు. 2023-24లో రూ.26 కోట్లే కేటాయించారు.జూలై వరకు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించలేదు. జూలైలో కురిసిన భారీ వర్షాలకు వరినాట్లు, నారుమడులు మునిగిపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. దీంతో కలెక్టర్ బాలాజీ చొరవ తీసుకుని కొంతమేర పనులు చేయించారు. కాగా, నీటితీరువా ద్వారా వసూలుచేసిన నిధులతో ఓఅండ్ఎం పనులు చేయాల్సి ఉంది. మూడు రోజుల క్రితం కలెక్టర్ బాలాజీ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి నీటితీరువా వసూలును వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఉచితం మాటున అనుచితం

(7వ పేజీ తరువాయి)

ద్వారా ఇసుకను తరలించేస్తున్నారు. రీచ్‌ల్లో లోడింగ్ కాంట్రాక్టర్‌కు ఇంకా అధికారికంగా అనుమతి ఇవ్వకముందే రీచ్‌ల్లో లారీలు ప్రత్యక్షమైపోతున్నాయి. నందిగామ నియోజకవర్గంలో ఇసుక లారీల్లో తరలిపోతోంది. కొందరు అధికార పార్టీ నాయకులు అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. మునేరు వాగు వెంట ఉన్న రీచ్‌ల్లో రాత్రివేళ జోరుగా తవ్వకాలు జరుపుతున్నారు. లారీల్లో తరలిస్తున్నారు. రీచ్ వద్ద 30 టన్నుల లారీ రూ.12 వేలకు విక్రయిస్తున్నారు. వారం రోజులుగా నిత్యం 100 లారీల ఇసుక తరలిపోతోంది.

నిబంధనలకు విరుద్ధంగా..

లోడింగ్ కాంట్రాక్టర్లు అయినా రీచ్‌ల్లో మాన్యువల్‌గా ఇసుక తవ్వి దానిని ట్రాక్టర్ల ద్వారా స్టాక్ పాయింట్లకు చేర్చాల్సి ఉంటుంది. వారికి కూడా లారీలను రీచ్‌ల్లోకి తీసుకెళ్లేందుకు అనుమతి లేదు. కానీ, నిబంధనలకు విరుద్ధంగా రీచ్‌ల్లో ఎక్స్‌కవేటర్లను పెట్టి లారీల ద్వారా తరలిస్తున్నా అటు మైనింగ్ అధికారులు కానీ, ఇటు రెవెన్యూ, పోలీసు యంత్రాంగం కానీ పట్టించుకోవట్లేదు. కంచికచర్ల మండలం పెండ్యాల, పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు ఇసుక రీచ్‌ల్లో జోరుగా తవ్వకాలు జరుగుతున్నాయి. ఇసుక లారీల్లో అధికశాతం విజయవాడ, గుంటూరు వస్తుండగా కొన్నింటిని సరిహద్దులు దాటించి తెలంగాణకు పంపుతున్నారు.

ఉచితం అంటే ఇదేనా..?

రీచ్ వద్ద 30 టన్నుల లారీకి రూ.12 వేలు వసూలు చేస్తున్నారు. అంటే.. టన్ను రూ.400 పడుతుంది. దీనికి లారీ యజమానులు రవాణా చార్జీలు, డిమాండ్‌ను బట్టి అదనంగా మరో రూ.400 నుంచి రూ.600 వేసుకుని విక్రయించుకుంటున్నారు. అంటే.. 30 టన్నుల లారీ రూ.24 వేల నుంచి రూ.30 వేలు పడుతుంది. ఈ లెక్కన టన్ను రూ.800 నుంచి వెయ్యి రూపాయలు అవుతుంది. నందిగామ నియోజకవర్గంలో షాడో ఎమ్మెల్యేగా పేరొందిన వ్యక్తి ఇతరులెవరినీ రీచ్‌ల్లోకి ప్రవేశించనీయకుండా అడ్డుకుంటూ తమ సిండికేట్‌లో భాగమైన లారీల వారికే ఇసుక లోడ్ చేస్తున్నారు. సొంత అవసరాల కోసం ఎవరైనా ట్రాక్టర్‌తో ఇసుక తీసుకెళ్లే ప్రయత్నం చేసినా.. వారినీ అడ్డుకోవడమో లేక లోడింగ్ చేసినందుకు రూ.500 ఇవ్వాలని పట్టుబట్టడమో చేస్తున్నారు. తమ మాట వినని వారిపై పోలీసులతో అక్రమంగా ఇసుక నిల్వ చేసి విక్రయించుకుంటున్నారని కేసులు పెట్టిస్తున్నారు.

రూ.9 కోట్ల ఇసుకను మాయం చేశారు

కంచికచర్ల మండలం కీసర స్టాక్‌యార్డులో 2,24,555 మెట్రిక్ టన్నుల ఇసుక ఉన్నట్లు ఈ ఏడాది జూలై 6న అధికారులు ప్రకటించారు. అయితే, ఈ స్టాక్ పాయింట్ నుంచి రికార్డుల ప్రకారం కేవలం లక్ష మెట్రిక్ టన్నుల ఇసుకే విక్రయించారు. మిగిలిన 1.24 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను షాడో ఎమ్మెల్యే మాయం చేసి విక్రయించేసుకున్నారు. ప్రభుత్వం అప్పట్లో టన్ను రూ.290 చొప్పున విక్రయించింది. అంటే.. ప్రభుత్వ లెక్కల ప్రకారమే దీని విలువ రూ.3.50 కోట్లు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 8 స్టాక్ పాయింట్లలో 5.54 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలు విక్రయించాల్సి ఉండగా, కేవలం 3 లక్షలే అధికారికంగా విక్రయించగా, మిగిలిన 2.54 లక్షల టన్నులు షాడో ఎమ్మెల్యే మాయం చేశారు. మొత్తం మీద దీని విలువ సుమారు రూ.9 కోట్లు. ఇంత జరిగినా ఇంతవరకు బాధ్యులపై అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

లోడింగ్ కాంట్రాక్టర్ల పేరుతో పాగా

జిల్లాలో 15 ఇసుక రీచ్‌లు ఉన్నాయి. వీటిలో లోడింగ్, అన్‌లోడింగ్ కాంట్రాక్టును దక్కించుకుని పాగా వేసేందుకు ఇసుక మాఫియా అన్ని ప్రయత్నాలు చేసి విజయం సాధించింది. ప్రభుత్వం టన్నుకు రూ.110 ఇస్తామని ఆఫర్ చేసినా.. ఈ మాఫియా కేవలం రూ.72కే తాము లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తామంటూ ముందుకొచ్చి కాంట్రాక్టును దక్కించుకుంది. గత వైసీపీ ప్రభుత్వంలో సగంపైగా రీచ్‌ల్లో చక్రంతిప్పిన నందిగామ నియోజకవర్గానికే చెందిన వ్యక్తి కైవసం చేసుకున్నారు. ఈయన ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి మంత్రిగా ఉన్న వ్యక్తికి అత్యంత సన్నిహితుడు. రెండు రీచ్‌ల్లో కాంట్రాక్టును షాడో ఎమ్మెల్యే కైవసం చేసుకున్నారు. లోడింగ్ కాంట్రాక్టు పేరుతో రీచ్‌ల్లో పాగా వేసి, ఇష్టారాజ్యంగా ఇసుక తరలించుకోవచ్చన్న వ్యూహంతో వీరు ప్రభుత్వం ఆఫర్ చేసిన ధర కన్నా తక్కువకే కాంట్రాక్టును దక్కించుకోవడం గమనార్హం.

నిఘూరింపు

(7వ పేజీ తరువాయి)



మోపిదేవి మండలం కోసూరువారిపాలెం గ్రామంలో జరిగిన ఓ హత్య కేసును త్వరగా ఛేదించారు. నాలుగు రోజుల్లోనే నిందితులను అరెస్టు చేశారు.

డీజీపీ ఆదేశాలతో పటిష్ట నిఘా

డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఐజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు అవనిగడ్డ నియోజకవర్గంలో 8,850 సీసీ కెమెరాలను మ్యాట్రిక్ సాఫ్ట్‌వేర్ ద్వారా అమరావతిలోని డీజీపీ కార్యాలయానికి అనుసంధానించేలా ప్రతిపాదనలు పంపించాం. ఇప్పటికే అవనిగడ్డ సర్కిల్ పరిధిలో కెమెరాల ఏర్పాటు, డీజీ కార్యాలయానికి అనుసంధానం వంటి పనులు జరుగుతున్నాయి. ప్రధాన రహదారులు, కూడళ్ల వద్దే కాకుండా గ్రామాల్లో దేవాలయాలు, రచ్చబండలు, నేతల విగ్రహాల వద్ద ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలు ఏర్పాటు చేసుకుంటున్న కెమెరాలపై పోలీసు శాఖ అవగాహన కల్పిస్తుంది.

- మురళీధర్, అవనిగడ్డ డీఎస్పీ

లిఫ్ట్ ప్లీజ్..!

(7వ పేజీ తరువాయి)

వస్తుంటారు. రూ.500 టికెట్లు కొన్నవారు, సిఫారసులతో దర్శనాలకు వచ్చేవారు లిఫ్టుల్లోనే పైకి వెళ్తారు.

మధ్యలోనే ఆపేస్తున్నారు..!

భక్తులను ఏడో అంతస్తు వరకు తీసుకెళ్లాల్సిన సెక్యూరిటీ సిబ్బంది ఆది, మంగళ, శుక్రవారాల్లో మాత్రం ఐదో అంతస్తులో దింపేస్తున్నారు. అక్కడి నుంచి క్యూలో నడిచి వెళ్లాలని చెబుతున్నారు. దీంతో భక్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సెక్యూరిటీ సిబ్బందితో వివాదానికి దిగుతున్నారు. అధికారుల ఆదేశాలతోనే ఇలా చేస్తున్నామని సెక్యూరిటీ సిబ్బంది చెబుతున్నారు. లిఫ్టుల వద్ద ఒక క్యూ లేకపోవడంతో భక్తులు తోసుకుంటూ లోపలకు వెళ్తున్నారు. దీంతో వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారు. పై నుంచి కిందకు వెళ్లే భక్తులు తోసుకోకుండా ఒక క్యూ నడుపుతున్నారు. ఆ పరిస్థితి దిగువన కనిపించడం లేదు. ఈ తోపులాట మధ్య వెళ్లలేమని భావించిన భక్తులు మహామండపం మెట్ల నుంచి ఏడంతస్తులు నడుచుకుంటూ వెళ్తున్నారు. కిందకు వచ్చిన లిఫ్టుల్లో ఉన్నవారు బయటకు రాకుండానే పైకి వెళ్లాల్సిన భక్తులు ఎక్కేస్తున్నారు. దీంతో గందరగోళం ఏర్పడుతోంది. భక్తుల నుంచి టికెట్లకు రుసుము వసూలు చేస్తున్న ఆలయ అధికారులు తమకు నచ్చిన విధంగా ఎలా ప్రణాళికలు మార్చుతారని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125,134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 540

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గన్నవరం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వెంకటరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కొండపావులూరు, పురుషోత్తపట్నం వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాటూరు సబ్‌స్టేషన్ పరిధిలో..

ఉయ్యూరు : కాటూరు 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్వహణ, విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలో కాటూరు, రాజుపేట, కడవకొల్లు, పొట్లపాడు, వీరవల్లి, కలవపాముల గ్రామాల్లో ఉదయం 7 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఈఈ డి.కృష్ణనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కేన్సర్‌పై అప్రమత్తత అవసరం

డాక్టర్ పాటిబండ్ల అనీల



ఉంగుటూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : రొమ్ము కేన్సర్‌పై మహిళలకు అవగాహనతో కూడిన అప్రమత్తత అవసరమని ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణురాలు (క్లినికల్ అంకాలజిస్ట్) డాక్టర్ పాటిబండ్ల అనీల అన్నారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ గ్రీవెన్స్ సెల్ (డబ్ల్యూఈజీసీ) ఆధ్వర్యంలో శుక్రవారం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో బ్రెస్ట్(రొమ్ము)కేన్సర్‌పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రెస్ట్ కేన్సర్ కారణాలు, లక్షణాలు, రోగనిర్ధారణ, నివారణ చర్యలు, చికిత్సా విధానాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన ప్రతి మహిళ బ్రెస్ట్ కేన్సర్ పరీక్షలను చేయించుకోవాలన్నారు. వ్యాధి లక్షణాలను స్వీయపరీక్షల ద్వారా గుర్తించవచ్చునన్నారు. చైర్మన్ సుంకర రామబ్రహ్మం, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, రెబ్బా భార్గవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెదపులిపాక కాలనీల్లో తాగునీటి వెతలు

- అసంపూర్తిగా ట్యాంకు నిర్మాణం
- ప్రభుత్వ చొరవ చూపాలని వినతి

పెనమలూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంతో పెదపులిపాకలోని కాలనీ ప్రజలు తాగునీటి కొరతతో అల్లాడిపోతున్నారు. వ్యయ ప్రయాసలకోర్చి దూరప్రాంతాలకు వెళ్లి క్యాన్లలో నీళ్లు కొని తెచ్చుకుంటున్నారు. తెచ్చుకోలేని వాళ్లు అందుబాటులో ఉన్న బోర్ల నీటిని తోడుకొని వాడుకుంటున్నారు. రామలింగేశ్వర్‌నగర్‌లోని మురుగునీటి శుద్ధి ప్లాంటు నుంచి సరిగా శుద్ధి చేయకుండా నీరు విడుదల చేయడంతో మురుగు, వ్యర్థాల కారణంగా బోర్లలో కలుషిత నీళ్లు వస్తున్నాయి. ఈ నీళ్లు వాడుతున్న శ్రీనగర్ కాలనీ, గణపతి నగర్, ఎన్టీఆర్ నగర్, ఎంవీఆర్ నగర్ కాలనీల వాసులు పలు అనారోగ్యాలకు గురవుతున్నారు.

నిధుల కొరతే కారణం

మంచినీటి ట్యాంకు నిర్మాణానికి గత ప్రభుత్వంలో రూ.25 లక్షలు కేటాయించారు. జడ్పీ నిధుల నుంచి రూ.10లక్షలు, మండల పరిషత్ నిధులు, పంచాయతీ నిధులు రూ.5లక్షల చొప్పున వ్యయ అంచనాతో ట్యాంకు నిర్మాణం చేపట్టారు. మండల పరిషత్, గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులు నిధులను పూర్తి స్థాయిలో మంజూరు చేయించడంలో విఫలమవడంతో ట్యాంకు నిర్మాణం పిల్లర్ల దశలోనే ఆగిపోయింది. దీనిపై గ్రామ ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొద్దిరోజుల క్రితం కాలనీల వాసులు స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు వాటర్ ట్యాంకు నిర్మాణం విషయాన్ని వివరించారు.

ఇకనైనా మంచినీటి ట్యాంకు నిర్మాణానికి తగిన నిధులు కేటాయించి ట్యాంకు నిర్మాణం పూర్తి చేసి తాగునీటి ఇబ్బందులను తొలిగించాలని ఆయా కాలనీల వాసులు కోరుతున్నారు.



పిల్లర్ల దశలోనే ఆగిపోయిన ట్యాంకు నిర్మాణం

టీడీపీ సభ్యత్వ నమోదు నేటి నుంచి

పెనమలూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నుంచి నియోజకవర్గంలో ప్రారంభం కానుంది. పార్టీ సభ్యత్వాన్ని ఇప్పుడు మొబైల్ లేదా కంప్యూటర్ నుంచి వాట్సాప్, టెలిగ్రాం లేదా వెబ్‌సైట్ లింక్ ద్వారా ఆన్‌లైన్లో తీసుకోవచ్చని తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కోయ ఆనంద్ ప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు పోరంకి టీడీపీ కార్యాలయంలో మొదట సభ్యత్వాన్ని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ నమోదు చేసుకుంటారని, అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తారన్నారు. పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చన్నారు. పార్టీకి విరాళాలను కూడా అందించవచ్చన్నారు. టీడీపీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం పెనమలూరు మండలం చోడవరం, పెనమలూరు గ్రామాల్లో, కంకిపాడు మండలం కాసరనేని వారిపాలెం, మద్దూరు, గొడవర్రు, కంకిపాడు గ్రామాలలో సభ్యత్వ నమోదు జరుగుతుందన్నారు.



రూ. 50 వేల చెక్కు ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు అందజేస్తున్న ఏజీ అండ్ ఎస్‌జీఎస్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

ముఖ్యమంత్రి సహాయ నిధికి వాకర్స్ విరాళం

ఉయ్యూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 వేలు అందజేసింది. విరాళాన్ని చెక్కు రూపంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు శుక్రవారం అందజేశారు. జిల్లాలో ఇటీవల సంభవించిన వరదలలో నష్టపోయిన బాధితులకు అసోసియేషన్ తరపున సేకరించిన రూ. 1,19,000 లో కొంత మొత్తంతో దుస్తులు, ఆహారం కొనుగోలు చేసి పంపిణీ చేయగా, మిగిలిన రూ. 50వేలు ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేసినట్టు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సత్తార్, పూర్ణచంద్రరావు, గౌరవ అధ్యక్షుడు నూకల సాంబశివరావు తెలిపారు.



జంక్షన్‌లో ఎమ్మెల్సీ ఓటు నమోదు దరఖాస్తులు స్వీకరిస్తున్న తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి

ఆలపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి హరిబాబు

హనుమాన్‌జంక్షన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జరగనున్న కృష్ణా-గుంటూరు పట్టభద్రులు ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వి. హరిబాబు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టీడీపీ తెలుగు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి నూజివీడు రోడ్డులోని తన నివాసం వద్ద ప్రత్యేకంగా ఎమ్మెల్సీ ఓటు నమోదు శిబిరాన్ని నిర్వహించారు. జంక్షన్ పట్టణ టీడీపీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు తన కార్యాలయంలో ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. హరిబాబుతో పాటు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం పాల్గొన్నారు. నవంబరు 6లోగా పట్టభద్రులంతా తమ ఓటు నమోదు చేసుకోవాలని, రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో వంద దరఖాస్తులు నమోదు చేసినట్లు సాయి కల్యాణి తెలిపారు. టీడీపీ నాయకులు గార్లపాటి రాజేశ్వరరావు, కొల్లిబుజ్జి, వెంకట్,రవీంద్ర ప్రసాద్, దయాల రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



వేలేరులో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ డీఈఈ శ్రీనివాసరావు, ఏఈఈ జైరాజ్, వేములపల్లి శ్రీనివాసరావు

క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనుల పరిశీలన

హనుమాన్‌జంక్షన్‌రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ, గ్రామ సమస్యలను సమష్టిగా పరిష్కరించుకోవడం అభినందనీయమని పంచాయతీరాజ్ డీఈఈ శ్రీనివాసరావు అన్నారు. వేలేరులో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం క్షేత్రస్థాయిలో గ్రామస్తులు, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. గ్రామంలో 4సీసీ రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.85లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. మండల వ్యాప్తంగా మొట్టమొదటిగా వేలేరులోనే పల్లెపండుగ అభివృద్ధి పనులు మొదలయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈఈ జైరాజ్, రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ అవిర్నేని భవానీశంకర్, పాల సొసైటీ అధ్యక్షుడు దోనవల్లి రామారావు, కాజ సురేష్, అంగడాల సీతారామస్వామి, బాణావతుల శ్రీనివాసరావు, వడ్లమూడి సురేష్, అవిర్నేని సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద హైస్కూల్ కళా వేదిక నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న 1985-86 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

ముస్తాబాద జడ్పీ పూర్వ విద్యార్థుల చొరవ

గన్నవరం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ముస్తాబాద జడ్పీ హైస్కూల్‌లో 1985-86లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.5 లక్షలతో నిర్మించే కళావేదికకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. హెచ్‌ఎం రామ్‌గోపాల్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల చిత్తశుద్ధి, అంకిత భావం భవిష్యత్ తరాలకు ఆదర్శమన్నారు. తల్లిదండ్రులను, గురువులను, పుట్టిన ఊరిని, చదువుకున్న పాఠశాలను నిరంతరం స్మరించే వారు ఉన్నత స్థానానికి ఎదుగుతారని చెప్పారు. అందరికి ఉపయోగపడే కళా వేదికను నిర్మించాలనే ఆలోచన ఎంతో గొప్పదన్నారు. సర్పంచ్ వేము రాధాకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు షేక్ మున్ని, రిటైర్డ్ హెచ్‌ఎం ఎంవీ సుబ్బారావు, పూర్వ విద్యార్థులు కందిమళ్ల శ్రీనివాసరావు, చిన్ని, ఎన్ శ్రీనివాసరావు, చిమట ఏడుకొండలు, లక్ష్మీ, ప్రకాష్, విద్యా కమిటీ చైర్మన్ ముస్తాఫా వలి, పాలడుగు మల్లికార్జునరావు, షేక్ అబుల్యాజ్ తదితరులు పాల్గొన్నారు.



గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను సత్కరిస్తున్న డెమోక్రటిక్ పీఆర్టీయూ నేతలు

ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు సత్కారం

కాటూరు(ఉయ్యూరు), అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను డెమొక్రటిక్ పీఆర్టీయూ రాష్ట్ర శాఖ అనుబంధ సంస్థ ఉపాధ్యాయ సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కాటూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డెమోక్రటిక్ పీఆర్టీయూ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డి.శ్రీను పాఠశాల విద్యా కుటుంబంలోని 22 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాఖ జిల్లా అధ్యక్షుడు జీవీఎస్ పెరుమాళ్లు, రాష్ట్ర కార్యదర్శి వేములపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్‌లో పెచ్చు మీరిన చోరీలు

- పనిచేయని సీసీ కెమెరాలు

హనుమాన్‌జంక్షన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : జంక్షన్‌లో చిల్లర దొంగతనాలు పెరిగిపోతున్నాయి. కృష్ణా, ఏలూరు జిల్లాలకు సరిహద్దు ప్రాంతం జంక్షన్ కావడంతో గుర్తు తెలియని వ్యక్తులు సంచారం ఎక్కువైంది. పరిశ్రమల్లో పని చేయడానికి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులుఅధికంగానే జీవిస్తున్నారు. కె.సీతారాంపురం గ్రామానికి చెందిన శ్రీకాకుళం సన్నీ స్థానిక ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పని చేస్తోంది. గురువారం రాత్రి ఇంటికి వెళ్లే సమయంలో నూజివీడు రోడ్డులో స్కూటీని పక్కన హ్యాండిల్‌కు బ్యాగ్‌ను తగిలించి కూరగాయలు తీసుకుంటుండగా గుర్తు తెలియని వ్యక్తులు బ్యాగ్‌ను అపహరించారు. బ్యాగ్‌లో రూ.35 వేల విలువ చేసే సెల్ ఫోన్ ఉందని బాధితురాలు వాపోయింది. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎల్ఐసీ ఏజెంట్ విజయవాడ రోడ్డులో సెల్ దుకాణం ఎదుట ద్విచక్ర వాహనాన్ని పెట్టి లోపలికి వెళ్లాడు. తిరిగి వచ్చే సరికి బండి ట్యాంక్ కవర్‌లో పెట్టిన విలువైన కాగితాలతో కూడిన బ్యాగ్‌ను అపహరించుకుపోయారు. కొద్ది నిమిషాల వ్యవధిలో వరుసగా ఒకే తరహాలో గుర్తు తెలియని వ్యక్తులు బ్యాగుల అపహరణకు పాల్పడడంతో ఆందోళన చెందుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో సీసీ కెమెరాలు పని చేయకపోవడం గమనార్హం. కొద్ది నెలల కిందట అవి చెడిపోయాయి. వాటిని పట్టించుకునే పరిస్థితి లేదని ప్రజానీకం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం పెరికీడు గ్రామానికి చెందిన పుట్టి దామోదరం ఇంటి తాళాలు పగలకొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి కొన్ని పాత వస్తువులు అపహరించుకుపోయారు. ఇంటికి తాళం వేసి యజమాని బెంగళూరులో ఉంటున్నారు. అప్పుడప్పుడు వచ్చి వెళుతుంటారు. ఇంట్లో ఎవరూ లేరని గమనించిన దుండగులు తాళాలు పగల కొట్టి ఇంట్లో ఉన్న పాత వస్తువులు అపహరించుకుపోయారు. అందిన సమాచారం మేరకు ఎస్సై సురేష్ సంఘటనా స్థలికి వెళ్లి పరిశీలించారు. వరుస దొంగతనాలు జరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

టీడీపీని మరింత బలోపేతం చేద్దాం

ఘంటసాల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొడాలిలోని ప్రసన్నాంజనేయస్వామి కల్యాణ మండపంలో పార్టీ సభ్యత్వ నమోదుపై సమావేశం జరిగింది. ఈనెల 26వ తేదీ నుంచి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో అవనిగడ్డ నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చౌదరిబాబు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, టీడీపీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, దిరిశం బాలకోటయ్య, పరిశె చలపతి, పరుచూరి సుభాష్ చంద్రబోస్, వేమూరి సాయి వెంకటరమణ, ముప్పనేని రవి ప్రసాద్, అయినపూడి భాను ప్రకాష్, గుత్తికొండ వరప్రసాద్, దిరిశం వెంకట్రావు, వీరంకి నాగరాజు, గాజుల శ్రీనివాసరావు, వెనిగళ్ల రామకృష్ణ ప్రసాద్, తుమ్మల నందేశ్వరరావు, బెల్లంకొండ అమలేశ్వరరావు, మిక్కిలినేని మధు, కుంపటి సుబ్బారావు పాల్గొన్నారు.



ఘంటసాలలో పార్టీ సభ్యత్వ నమోదుపై మాట్లాడుతున్న కనపర్తి శ్రీనివాసరావు

కార్యకర్తలకు అండగా ఉంటా

చల్లపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. మండల టీడీపీ సమావేశం అధ్యక్షుడు మోర్ల రాంబాబు అధ్యక్షతన ఎన్టీఆర్ పార్కులో శుక్రవారం జరిగింది. ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయంతం చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించేలా కృషిచేయాలన్నారు. ఇసుక సమస్యను పలువురు లేవనెత్తగా, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళతానని హామీఇచ్చారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, ఎంపీపీ విజయ రాధిక, సర్పంచ్ కృష్ణకుమారి, యార్లగడ్డ శ్రీనివాసరావు, షేక్ నబీ షూరి, నిడమానూరి దిలీప్‌కుమార్, గొరిపర్తి సుబ్బారావు, పరిశె మౌళి, కొడాలి మురళి, మల్లంపాటి శివరామకృష్ణ, షేక్ సిలార్ తదితరులు పాల్గొన్నారు. శ్రీనివాసరావును నేతలు ఘనంగా సత్కరించారు.

నాగాయలంకలో 27 నుంచి ...

నాగాయలంక : మండలంలోని ఆరు గ్రామాల్లో ఈనెల 27వ తేదీ నుంచి పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు తెలిపారు. సంగమేశ్వరం గ్రామ పార్టీ అధ్యక్షుడు ముక్తేశ్వరరావు, కమ్మనమోలు గ్రామ పార్టీ అధ్యక్షుడు కోలా వెంకటేశ్వరరావు, భావదేవరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్, చోడవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరివేళ్ల నాగరాజు, నంగేగడ్డ గ్రామపార్టీ అధ్యక్షుడు తాడేపల్లి పాపారావు, మర్రిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు బండ్రెడ్డి శ్రీనివాసరావు 27న ఆయా గ్రామాల్లోని కేడర్‌ని సమన్వయం పరచి సభ్యత్వాన్ని మొదలు పెడతారన్నారు.

పరిటాలకు మహర్దశ



ఒకప్పుడు స్వతంత్ర దేశంగా భాసిల్లి చరిత్ర పుటలకెక్కిన పరిటాలకు అమరావతి రైల్వే లైనుతో మహర్దశ పట్టనుంది. రైలు, రోడ్డు, జల రవాణాకు ఉపయోగపడేలా భారీ కార్గో టెర్మినల్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పోర్టులకు అనుసంధానం చేస్తుండటంతో సమీప భవిష్యత్తులో ఈ కార్గో టెర్మినల్ మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్‌గా అభివృద్ధి చెందనుంది. దీంతో కొన్నేళ్లలోనే పరిటాల రూపురేఖలు మారనున్నాయి.

- అమరావతి రైల్వే లైనుతో మారనున్న రూపురేఖలు
- భారీ కార్గో టెర్మినల్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం
- రోడ్డు, జల, రైలు రవాణాకు కీలకంగా టెర్మినల్
- కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం పోర్టులకు.. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా నగరాలకు అనుసంధానం
- లాజిస్టిక్ హబ్‌గా అభివృద్ధి చెందుతుందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆశాభావం

(ఆంధ్రజ్యోతి - కంచికచర్ల) గుంటూరు జిల్లా నంబూరు నుంచి అమరావతి మీదుగా ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం వరకు 57 కిలోమీటర్ల రైల్వేలైను నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.2,245 కోట్ల నిధులు కేటాయించింది. కృష్ణానదిపై 3.2 కిలోమీటర్ల పొడవైన వంతెన నిర్మించనున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో కంచికచర్ల మండలం కొత్తపేట, పరిటాల, గొట్టుముక్కల, నరసింహారావుపాలెం, జుజ్జూరు, చెన్నారావుపాలెం, అల్లూరు, పెద్దాపురం, గూడెం మాధవరం గ్రామాల మీదుగా ఈ రైల్వే లైను వెళుతుంది. తక్షణమే పనులు ప్రారంభించేందుకు నవంబరు లేదా డిసెంబరులో ప్రధాని నరేంద్రమోదీతో శంకుస్థాపన చేయించేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. అమరావతి రైల్వేలైను ఏర్పాటులో భాగంగా పరిటాల వద్ద భారీ కార్గోటెర్మినల్ ఏర్పాటు కానుంది. టెర్మినల్ ఏర్పాటుపై రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ గురువారం ప్రస్తావించారు. 65వ నెంబరు జాతీయ రహదారి పక్కన టెర్మినల్ ఏర్పాటవనుంది. రోడ్డు, జల, రైల్వే రవాణాకు కార్గో టెర్మినల్ కీలకం కానుంది. కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం పోర్టులకు, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా నగరాలకు అనుసంధానం చేయనున్నారు. దీంతో పరిటాల లాజిస్టిక్ హబ్‌గా అభివృద్ధి చెందుతుందని, అమరావ తికి ప్రధాన ఆదాయవనరుగా మారు తుందని మంత్రి వైష్ణవ్ ఆశాభావం వ్య క్తంచేశారు. ప్రాజెక్టును మూడేళ్లలో పూర్తి చేయాలన్న పట్టుదలతో చంద్రబాబు ఉన్నారు.

పరిటాల చరిత్ర



పరిటాల రిపబ్లిక్ వజ్రోత్సవ విజయ స్థూపం

పరిటాలకు ఎంతో ఘన చరిత్ర ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వం వజ్ర, వైఢూర్యాలకు నిలయం ఈ గ్రామం. నైజాం ప్రభుత్వ ఆధీనంలో ఉండేది. మరో ఏడు గ్రామాలకు తాలుకా కేంద్రం(కానాత్)గా ఉండేది. నైజాం ప్రభుత్వంపై సైనిక చర్య కన్నా ముందుగానే పరిటాల గ్రామస్థులు ప్రాణాలకు తెగించి తిరుగుబాటు బావుటా ఏగురవేశారు. పోలీస్ స్టేషన్‌తో పాటుగా ప్రభుత్వ కార్యాలయాలపై దాడిచేసి, స్వతంత్ర రాజ్యంగా ప్రకటించు కున్నారు. దాదాపుగా ఏడాది పాటు ప్రజలకు సుపరిపాలన అందించారు. ఆ తర్వాత పరిటాల రాజ్యం, ఇండి యన్ యూనియన్‌లో విలీనమైంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కోహి నూర్ వజ్రం పరిటాలలోనే దొరికిందని అంటారు. గుంటూరు జిల్లా కొల్లూరులో దొరికిందన్న వాదన కూడా ఉంది. వజ్రాలు పుష్కలంగా దొరుకుతుండటంతోనే నైజాం ప్రభువు, పరిటాలను బ్రిటీష్ పాలకులకు అప్పగించలేదన్నది చారిత్రక సత్యం. ఇప్పటికీ చెరువు ప్రాంతంలో ప్రజలు నిత్యం వజ్రాలకు కోసం వెదుకుతూనే ఉంటారు.

ప్రస్తుత పరిస్థితి

మండల కేంద్రమైన కంచికచర్లకు మూడు కిలోమీటర్ల దూరంలో, విజయవాడకు 32 కిలోమీటర్ల దూరంలో పరిటాల ఉంది. 65వ నెంబరు జాతీయ రహదారిపై ఉన్న ఈ గ్రామ జనాభా 15వేలకు పైగా ఉంటుంది. ఈ గ్రామ పరిధిలో ఆసియా ఖండంలోనే అతి ఎత్తైన 150 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం ఉంది. రెండు ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. కొండపల్లి రిజర్వు ఫారెస్ట్ కొంత విస్తీర్ణం ఈ గ్రామ పరిధిలోనే ఉంది. మెటల్ క్వారీలు, క్రషర్లు పదుల సంఖ్యలో ఉన్నాయి. నాణ్యమైన రోడ్డు మెటల్, కాంక్రీట్ కంకర పుష్కలంగా దొరుకుతుంది. ఇంతకు ముందు సోడాకు, నేడు రుచికరమైన 'టీ'కు గ్రామం ప్రసిద్ధి.

భూసేకరణే మార్గం

ప్రతిపాదిత కార్గో టెర్మినల్‌కు ఎంత భూమి కావాలో అన్నదానిపై సరైన సమాచారం లేదు. లాజిస్టిక్ హబ్ ఏర్పాటు చేస్తున్నందున రెండు వందల ఎకరాలకు పైగా భూమి కావల్సి ఉంటుందని అంటున్నారు. భూసేకరణ తప్పితే ప్రభుత్వ భూమి అందుబాటులో లేదు. టెర్మినల్ ఎక్కడ ఏర్పాటు చేస్తారో తెలియదు. అధికారులు అనుకూలమైన ప్రాంతంగా ఎక్కడ గుర్తించారో బయటకు వెల్లడి కావటం లేదు. రైల్వే లైనుకు మాత్రం గ్రామ పరిధిలో 70.79 ఎకరాలు కావాలని అధికారులు నిర్ధారించారు. ఇప్పటికే సర్వే చేసిన అధికారులు సర్వే నెంబర్ల వారీగా భూమిని గుర్తించారు. సర్వే ప్రకారం ఆంజనేయస్వామి విగ్రహం వెనుక భాగం వాగు పక్కగా, న్యూకాన్ బ్రిక్స్ కంపెనీ, చెరువు కొంగకు తూర్పువైపుగా రైల్వే లైను రానుంది. కొండపల్లి రిజర్వు ఫారెస్ట్‌కు కిలోమీటరు దూరంలో లైను వెళుతుంది.

టెర్మినల్‌పై చర్చ

కార్గో టెర్మినల్ ఏర్పాటు చేస్తున్నట్టుగా కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ ప్రకటించగానే గ్రామస్థుల్లో చర్చ మొదలైంది. ఎంతో విలువైన భూములకు సరైన ధర ఇస్తారో, లేదోనన్న మీమాంసలో పలువురు రైతులు ఉన్నారు. ఎక్కువ మంది టెర్మినల్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానంలో పేర్కొన్నట్టుగా ఇక పరిటాల 14 ఆమడల పట్టణంగా అభివృద్ధి చెందటానికి అవకాశమేర్పడిందని గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ టీడీపీ నాయకుడు మాగంటి నరసింహారావు(బాబు), సొసైటీ మాజీ ఛైర్మన్ నెమలపురి అమ్మారావు(గాంధీ) పేర్కొన్నారు.

రైల్వే లైన్‌కు ఆమోదం శుభపరిణామం: ఎంపీ కేశినేని చిన్ని

వన్‌టౌన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): 'అమరావతి రైల్వే లైన్‌ను ఆమోదించినందుకు ప్రధాని మోదీ, కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్, సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు. రూ.2,245 కోట్లతో 57 కిలోమీటర్ల రైల్వేలైన్‌కు ఆమోదంతో రాష్ట్రానికి భారీ ప్రోత్సాహం ఇచ్చినట్లే. రాజధాని నిర్మాణానికి కేంద్రం రూ.15,000 కోట్లు ప్రకటించటం, ఇప్పుడు రైల్వేలైన్‌కు పచ్చజెండా ఊపడం శుభ పరిణామం.' అని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమరావతితో పాటు వెనుకబడిన ప్రాంతాలైన మైలవరం, నందిగామ కలిసేలా ఈ రైల్వే లైన్ ఉండటం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని చిన్ని ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వం అమరావతి విధ్వంసంతో పాటు రైల్వే లైన్‌ను ఐదేళ్ల పట్టించుకోలేదన్నారు. చంద్రబాబు కృషివల్లే ప్రాజెక్టుకు ఆమోదం లభించిందన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న హడ్కో బృందం



హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ, మంత్రి నారాయణకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఈవో రామారావు

వన్‌టౌన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణతో కలిసి హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ, డీసీపీ ఎం.నాగరాజు, ప్రాంతీయ ముఖ్య అధికారి బీఎస్ఏ మూర్తి, శుక్రవారం దర్శించుకున్నారు. ఈవో రామారావు, అధికారులు, అర్చక బృందం స్వాగతం పలికారు.

30న మహాలక్ష్మియాగం

దుర్గగుడిలో వైదిక కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన మహాలక్ష్మీ యాగం చేయనున్నట్లు ఈవో రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన యాగశాలలో రుద్రహోమం అనంతరం ఉదయం 8 గంటలకు మహాలక్ష్మీయాగం ప్రారంభమవుతుందని తెలిపారు. యాగంలో పాల్గొనే దంపతులు రూ.1000 రుసుము చెల్లించాల్సి ఉంటుందని, యాగం అనంతరం శేషవస్త్రం, రవిక, పూర్ణం, గారె, చిన్నలడ్డూ ప్రసాదంగా అందిస్తామని పేర్కొన్నారు.

నేడు ఏపీ జీఎన్ఏ రాష్ట్ర ఆఫీస్ బేరర్ల ఎన్నికలు

వన్‌టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ ఆఫీస్ బేరర్ల ఎన్నిక శనివారం పారదర్శకంగా నిర్వహిస్తామని ఎన్టీఆర్ జిల్లా సహకార అధికారి, ఏపీ జీఎన్ఏ ఎన్నికల నిర్వహణ అధికారి ఎస్.శ్రీనివాస రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ ఎంజీ రోడ్డులోని రాఘవయ్యపార్క్ సమీపంలోని కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్‌లో శనివారం ఉదయం 7గంటలకు ఎన్నికల కార్యక్రమం మొదలవుతుందన్నారు. ఎన్నికలు అధికారి జారీ చేసిన ఒరిజినల్ డిక్లరేషన్ ఫాం, ఫొటో గుర్తింపు కార్డు తీసుకుని జిల్లా యూనిట్ల ఆఫీస్ బేరర్లు రావాలని సూచించారు.

ఎన్టీఆర్ జిల్లా సివిల్ సప్లయిస్ డీఎం వెంకటేశ్వర్లు బదిలీ

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): పౌరసరఫరాల సంస్థ ఎన్టీఆర్ జిల్లా మేనేజర్ (డీఎం) జి.వెంకటేశ్వర్లు బదిలీ అయ్యారు. శుక్రవారం ఆయనను పౌరసరఫరాల సంస్థ రిలీవ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. మునిసిపల్ పట్టణాభివృద్ధి సంస్థ మంత్రి పి.నారాయణ దగ్గర పనిచేసేందుకు ఆయనను రిలీవ్ చేశారు. కిందటి ప్రభుత్వంలో ఎన్నికలకు కొంతకాలం ముందు ఆయన విజయవాడ డీఎంగా వచ్చారు.

రూ.5.50 కోట్ల విదేశీ సిగరెట్ల దహనం

విజయవాడ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రవాణా చేస్తూ, సుంకం చెల్లించకుండా వేర్వేరు కేసుల్లో సీజ్ చేసిన రూ.5.50కోట్ల విలువైన విదేశీ సిగరెట్లను కస్టమ్స్ అధికారులు శుక్రవారం దహనం చేశారు. గుంటూరు, విశాఖపట్నంలో ఉన్న జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌ల్లో ఈ సిగరెట్లను కాల్చి బూడిదచేశారు. కాకినాడ, విజయవాడ, నెల్లూరు, తిరుపతిలో పట్టుకున్న 82,71,836 విదేశీ సిగరెట్ స్టిక్‌లను స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా దహనం చేశారు. గుంటూరు జిందాల్ ప్లాంట్‌లో 73.71 లక్షలు, విశాఖ జిందాల్ ప్లాంట్‌లో 9 లక్షల సిగరెట్ల స్టిక్‌లను కాల్చి బూడిద చేశారు. పారిస్, డరమ్ బ్లాక్ వంటి వివిధ చౌకబారు బ్రాండ్ సిగరెట్లను బూడిద చేశారు.

ముదిరాజ్‌ల అభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యం



మాట్లాడుతున్న చప్పిడి కృష్ణమోహన్

ధర్నాచౌక్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ముదిరాజ్‌లు ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే టీడీపీ, సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి కృష్ణమోహన్ తెలిపారు. ఈనెల 26 నుంచి ప్రారంభమయ్యే టీడీపీ సభ్యత్వ నమోదులో ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15 లక్షల మంది ముదిరాజ్‌లకు తగిన ప్రాధాన్యం కల్పిస్తామని గతంలో మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారన్నారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.దుర్గారావు, విజయవాడ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా ముదిరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బోనం కేశవ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జలకం రాజారావు, వేమారెడ్డి వీరబాబు, పిట్టు వెంకటరామయ్య, జంద్యాల సుబ్బారావు పాల్గొన్నారు.

వ్యవసాయ మోటార్లు, డీజిల్ ఇంజన్లకు నష్ట పరిహారం చెల్లించాలి

- ఏపీ రైతు సంఘం డిమాండ్

ధర్నాచౌక్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): కృష్ణానది, బుడమేరు వరదల్లో పాడైపోయిన వ్యవసాయ విద్యుత్ మోటార్లు, డీజిల్ ఇంజన్లుకు ఎన్యూమరేషన్ చేసి తక్షణమే పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నేత వైకేశవరావు డిమాండ్ చేశారు. ధర్నాచౌక్‌లో శుక్రవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. వరదల కారణంగా పూర్తిగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందించిన అరకొరసాయం ఊరట కలిగించలేదన్నారు. ప్రభుత్వం పంటలకు ఇచ్చిన నష్ట పరిహారం సరిపోదని ఎకరాకు రూ.25వేలు ఇవ్వాలని ఏపీ కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. రైతు నేతలు వి.కృష్ణయ్య, పంచకర్ల రంగారావు, టీవీ లక్ష్మణస్వామి, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

లెనిన్ సెంటర్ ప్రక్షాళన



విశ్వనాథ సత్యనారాయణ విగ్రహం ఎదురుగా ఉన్న బడ్డీలు తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్



నేలమట్టమైన బెల్టుషాపులు



తెల్లవారుజామున క్రేన్‌తో బడ్డీలను ట్రాక్టర్‌లో ఎక్కిస్తున్న సిబ్బంది



లెనిన్ సెంటర్‌లో ఆక్రమణలు తొలగించాక..

- ఆక్రమణలు తొలగించిన వీఎంసీ

గవర్నర్‌పేట, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి దర్జాగా అద్దెలకు ఇస్తూ లక్షలాది రూపాయలు వెనకేసుకుంటున్న ఆక్రమణదారులు, వారిని ప్రోత్సహించే చోటా నేతలు, ప్రజాప్రతినిధుల ఆగడాలకు మున్సిపల్ కార్పొరేషన్ చెక్ పెట్టింది. నగరానికి గుండెకాయ లాంటి లెనిన్ సెంటర్ మొత్తాన్ని కబ్జా చేసి వాహనదారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్న హాకర్ల ముసుగులో ఉన్న ఆక్రమణదారుల ఆగడాలకు బుల్డోజర్లతో ఫుల్‌స్టాప్ పెట్టింది. లెనిన్ సెంటర్‌లో ఆక్రమణలపై ఈనెల 21న ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. పేదల పేరుతో చోటా నేతలు కార్పొరేషన్ రోడ్లు ఆక్ర మించి, వేలాది రూపాయల గుడ్‌విల్ తీసు కుంటూ, రోజువారీ అద్దెలకు ఇస్తున్నారని వెలుగు లోకి తేవడంతో కార్పొరేషన్ అధికారులు దీనిపై సమగ్ర విచారణ జరిపి, లెనిన్ సెంటర్ ప్రక్షాళన చేపట్టారు. వాహనాలు కూడా తిరగడానికి వీలు లేని విధంగా లెనిన్ సెంటర్‌ను కబ్జా చేసి, బడ్డీలు ఏర్పాటు చేయించి, లక్షలాది రూపాయలు సంపాదిస్తున్న ఆక్రమణదారుల భరతం పట్టారు. లెనిన్ సెంటర్ చుట్టూ రోడ్డును కమ్మేసిన బండ్లను పూర్తిగా తొలగించారు. నగర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెల్లవారుజామున 4 గంటలకు ట్రాక్టర్లు, బుల్డోజర్లు, జేసీబీలు, ఫైర్ ఇంజన్లతో పాటు భారీ సంఖ్యలో మున్సిపల్ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది లెనిన్ సెంటర్‌కు చేరుకున్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ సంఖ్యలో పోలీసులను రంగం లోకి దించారు. లెనిన్ పార్కు, విగ్రహానికి నాలుగువైపులా ఆక్రమణలకు గురైన కార్పొరేషన్ స్థలాన్ని కబ్జాదారుల నుంచి విముక్తి చేశారు. విశ్వనాథ సత్యనారాయణ విగ్రహ ప్రాంతం, విజయమిల్క్ పార్లర్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవనానికి వెళ్లే అరండల్‌పేట అన్నదాన సమాజం రోడ్డుపై ఉన్న బడ్డీలు పూర్తిగా తొలగించారు. ఆక్రమణల తొలగింపు ఆపరేషన్ తెల్లవారుజామున కావడంతో సిబ్బందికి తొలగింపు పని మరింత సులువుగా మారింది. వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయని వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

టిప్పర్ దగ్ధం..డ్రైవర్ సురక్షితం





సితార సెంటర్‌లో దగ్ధమవుతున్న టిప్పర్, ప్రాణాలతో బయటపడ్డ డ్రైవర్ కోన రామాంజనేయులు

విద్యాధరపురం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): సితార సెంటర్ వద్ద గ్రానైట్ లోడు టిప్పర్ దగ్ధమైన సంఘటన శుక్రవారం జరిగింది. కొత్తపేట అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. ఆటోనగర్‌కు చెందిన బుల్లిబాబుకు టిప్పర్లు ఉన్నాయి. ఇతని వద్ద కృష్ణాజిల్లా గూడూరు మండలం మల్లవోలుకు చెందిన కోన రామాంజనేయులు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం కొండపల్లి నుంచి టిప్పర్‌లో గ్రానైట్‌ను నింపుకొని మచిలీపట్నం పోర్టుకు బయలుదేరాడు. సితార్ సెంటర్ వద్దకు వచ్చేసరికి ఇంజన్‌లో నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్ చాకచక్యంగా రోడ్డుపక్కన టిప్పర్ నిలుపుదల చేసి కిందకు దూకేశాడు. ఇంజన్‌లో నుంచి మంటలు పెద్దఎత్తున రావటంతో స్థానికులు, పాదచారులు పరుగులు పెట్టారు. కొత్తపేట అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పే సమయానికే క్యాబిన్ మొత్తం కాలిపోయింది. ఇంజన్‌లో షార్ట్‌సర్క్యూట్ జరగడంతోనే మంటలు వచ్చాయని అగ్నిమాపక సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

స్పోర్ట్సుకోటా ఎంబీబీఎస్ సీట్లు రాష్ట్ర క్రీడాకారులకే ఇవ్వాలి

- శాప్ ఛైర్మన్ రవినాయుడుకు కేపీ రావు వినతి

విజయవాడ స్పోర్ట్సు, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): 'రాష్ట్రంలోని వైద్యకళాశాలల్లో ఇటీవల ఒడిసా, తెలంగాణ క్రీడాకారులు స్పోర్ట్సు కోటా కింద సీట్లు పొందారు. స్పోర్ట్సు కోటా సీట్లు ఏపీలోని క్రీడాకారులు పొందేలా శాప్ ద్వారా ప్రభుత్వానికి నివేదించండి.' అని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడును ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కేపీ రావు కోరారు. శుక్రవారం రవినాయుడును కలిసి ఆయన వినతిపత్రం అందించారు. జీవోలు 10, 11 అమలు సక్రమంగా లేకపోవడం వలన రాష్ట్ర క్రీడాకారులు నష్టపోతున్నారని, ముగ్గురు ఇతర రాష్ట్రాల క్రీడాకారులు సీట్లు పొందారని ఆయనకు వివరించారు. దీనిపై క్రీడాకారులు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు.

సింగిల్స్ విజేతలుగా ఈశ్వర్‌సాయి, సుధాకర్‌రెడ్డి

- ముగిసిన ఆలిండియా ర్యాంకింగ్ టెన్నిస్

విజయవాడ స్పోర్ట్సు, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం వేదికగా నిర్వహిస్తున్న ఆలిండియా సీనియర్ టెన్నిస్ ర్యాంకింగ్(బెజవాడ కృష్ణారెడ్డి) టెన్నిస్ టోర్నీలో 35ప్లస్ సింగిల్స్ ఫైనల్స్‌లో ఈశ్వర్‌సాయి, 55 ప్లస్ సింగిల్స్‌లో సుధాకర్‌రెడ్డి విజేతలుగా నిలిచారు. రన్నరప్‌గా అశ్వినీకుమార్, ఆర్ఎస్ రావత్ నిలిచారు. శుక్రవారం హోరాహోరీ ఫైనల్స్‌లో 45 ప్లస్ సింగిల్స్ ఫైనల్స్‌లో వహీద్ కేవీఎస్ మూర్తి టైటిల్‌ను వశం చేసుకున్నారు. 35 ప్లస్ డబుల్స్‌లో ఈశ్వర్‌సాయి, జానకిరామరాజు జోడీ బి.మహేశ్వరరావు, ఆర్.రాంబాబుపై ఫైనల్స్‌లో విజయం సాధించి టైటిల్‌ను సాధించారు. 45 ప్లస్ డబుల్స్‌లో కేవీఎస్ మూర్తి, వహీద్‌ల జంట ఎంఎస్ కిరణ్, మణికన్నన్ జోడిపై విజయం సాధించారు. 55 ప్లస్ డబుల్స్‌లో రాజ్‌కుమార్ సింగ్, ఎ.శ్రీనివాస్ ద్వయం కేశవప్రసాద్, ఆర్ఎస్ రావత్‌పైన, 65 ప్లస్ డబుల్స్‌లో శ్రీనివాసరెడ్డి, సంతశీరాజులు మన్మథరావు, ధనుంజయులు విజయం సాధించి టైటిళ్లను వశం చేసుకున్నారు. విజేతలకు విజయవాడ ఐస్టా ఛైర్మన్ డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య, జడ్జి రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాధాకృష్ణమూర్తి, టోర్నీ డైరెక్టర్ మల్లికార్జునరావు రూ.4లక్షల నగదు బహుమతులు, ట్రోఫీలు అందించారు.

నెక్సస్ గ్రోత్‌లో సీఐడీ సోదాలు

- 'పేట' ఐసీఐసీఐలో కాజేసిన సొమ్ము.. పెట్టుబడిగా పెట్టిన నరేశ్



విజయవాడ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గురునానక్ కాలనీలో ఉన్న నెక్సస్ గ్రోత్ కార్యాలయంలో సీఐడీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట ఐసీఐసీఐ బ్యాంకు ఖాతాదారుల సొమ్ములను కాజేసిన మేనేజర్ నరేశ్ ఇందులో పెట్టుబడులు పెట్టినట్టు తేలడంతో తనిఖీలు చేశారు. నరేశ్ రూ.కోట్లు ఖాతాదారుల సొమ్ము తన సొంతానికి ఉపయోగించుకున్న విషయం తెలిసిందే. ఆయన ఇచ్చిన సమాచారంతోనే సీఐడీ అధికారులు సోదాలకు దిగారు. నెక్సస్ గ్రోత్ కార్యాలయాన్ని ప్రారంభించిన వ్యక్తి పరారీలో ఉన్న ట్టు తెలిసింది. ఈ కార్యాలయ వ్యవహారాలను మొత్తం ముగ్గురు నిర్వహించినట్టు సమాచారం. ఈ కార్యాలయాన్ని ఎవరు ప్రారంభించారు? ఎలా ప్రారంభించారు? ఎవరెవరు పెట్టుబడులు పెట్టారు? అన్న వివరాలను పోలీసులు సేకరించారు.

వచ్చేనెల 20న కృష్ణాలో సాగునీటి సంఘాల ఎన్నికలు

- పారదర్శకంగా నిర్వహించాలి
- అన్ని ఏర్పాట్లు చేయండి.. అధికారులకు కలెక్టర్ బాలాజీ ఆదేశం



మాట్లాడుతున్న కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): 'కృష్ణా జిల్లాలో నవంబరు 20వ తేదీన సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తాం. ఏకగ్రీవం, చేతు లెత్తి ఎన్నుకోవడం, బ్యాలెట్ ఓటింగ్ పద్ధతిలో ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలి. పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయండి.' అని అధికారులను కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై రెవెన్యూ, నీటిపారుదలశాఖ అధికా రులకు జిల్లా పరిషత్ సమావేశపుహాలులో శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సాగునీటిసంఘాలకు ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాలను తయారు చేయాలని ఆయన ఆదేశిం చారు. పద్దెనిమిదేళ్ల నిండి పట్టాదార్ పాస్‌పుస్తకం ఉన్న రైతులను గుర్తించి, వారికి ఓటుహక్కును కల్పించాలని సూచించారు. రెండు ప్రాదేశిక నియోజకవర్గాలలో ఓటుకు అర్హులైతే ఒకప్రాంతంలోనే ఓటు ఉండేలా రైతుల నుంచి అంగీకారం తీసుకోవాలని సూచించారు. సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై నీటిపారుదల శాఖ ఈఈ కొడాలి బాబు, ఓటర్ల జాబితా తయారీపై డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి అధికారులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ ఎన్నికల అధికారిగా, జేసీ అదనపు ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారని వారు తెలిపారు. మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు డిప్యూటీ ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. డీఆర్వో కె.చంద్రశేఖరరావు, మచిలీపట్నం ఆర్డీవో కె.స్వాతి, డ్రెయినేజీ విభాగం ఈఈ గోపీనాథ్, తహసీల్దార్లు, నీటిపారుదలశాఖ ఇంజనీర్లు శిక్షణలో పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	125,134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.540

మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దు

గుడివాడ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి) : బంటుమిల్లి రోడ్డులో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని స్థానిక ప్రజలు, వ్యాపారులు శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ప్రపంచ ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు యక్కలి మణిదీప్ మాట్లాడుతూ ప్రముఖ దేవాలయాలు ఈ రోడ్డులోనే ఉన్నాయన్నారు. బెజవాడ బాజేశ్వరరావు, నూకల జ్యోతి, తిరువీధి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రంఇస్తున్న వ్యాపారస్తులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గుడివాడ, అక్టోబరు 25, (ఆంధ్ర జ్యోతి) : విద్యుత్ లైన్లు, విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పట్టణ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.బి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నిందితుడికి రిమాండ్

గుడివాడ రూరల్ : బాలికను ప్రేమించానని లైంగికంగా వేధించిన వ్యక్తిని అరెస్టు చేసినట్టు రూరల్ ఎస్సై చంటిబాబు తెలిపారు. బేతవోలుకు చెందిన నీలి ప్రకాష్ బాబు అలియాస్ డ్యానీ అనే వ్యక్తిని శుక్రవారం మల్లాయిపాలెం పరిధిలోని దిక్కు హౌసెస్ దగ్గర అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పర్చగా,14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు.

రైలు ఢీకొని ఒకరు మృతి

గుడివాడ : గుడివాడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని మోటూరు-మండవల్లి రైల్వే స్టేషన్‌ల మధ్య సుమారు 30ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి గుర్తు తెలియని రైలు బండి ఢీకొని మృతి చెందినట్లు రైల్వే ఎస్.ఐ వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతుని ఒంటిపై ఎఐఆర్ పేరుతో ఉన్న గులాబీ రంగు టీ షర్టు, లైట్ బ్లూ కలర్ ఫ్యాంట్ ధరించి గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నట్లు తెలిపారు. మృతుని వివరాల తెలిసిన వారు గుడివాడ రైల్వే ఎస్.ఐ సెల్ 94406 27570కు తెలపాలని కోరారు.

నేడు మండల సమావేశం

పెదపారుపూడి : శనివారం మధ్యాహ్నం ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

అట్రాసిటీ కేసు కొట్టివేత

గుడివాడ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వ హయాంలో 2020 నవంబరు 7వ తేదీన టిడ్కో గృహ సందర్శనకు వెళ్లితే కులం పేరుతో దూషించారనే ఫిర్యాదుపై గుడివాడ తాలుకా పోలీసులు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో పాటు మరో ముగ్గురుపైఅట్రాసిటి కేసు నమోదు చేశారు. విచారణ ప్రత్యేక న్యాయమూర్తి ఎస్.చిట్టిబాబు కేసును కొట్టివేస్తూ తీర్పును వెలువరించినట్టు టీడీపీ వర్గాలు తెలిపాయి. సాక్ష్యులు ప్రాసిక్యూషన్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పడంతో రావితో పాటు ముగ్గురిపై కేసు కొట్టేశారు.

యూటీఎఫ్ కార్యవర్గం

గుడివాడ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి) : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) పట్టణ శాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా మీరా హుసేన్, కె.సతీష్‌కుమార్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గౌరీశంకరపురంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ భవన్‌లో జరిగిన గుడివాడ పట్టణ మహాసభలో పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. మహాసభలో మున్సిపల్ ఉపాధ్యాయులకు సంబంధించిన పలు తీర్మానాలు ప్రతిపాదించి ఆమోదించారు. నూతనంగా ఎంపికైన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.



శివశక్తి స్వామిని సత్కరిస్తున్న నేతలు

శ్రీరాంపురంలో అన్నదానం

గుడివాడ : శ్రీరాంపురంలో ఇటీవల నిర్వహించిన బాలాత్రిపుర సుందరీదేవి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా ముగిసిన సందర్భంగా అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శివ క్షేత్ర పీఠాధిపతి శివశక్తి స్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజ బాబు, యర్రపోతు అర్జున్, అంగడాల సతీష్, మూడెడ్ల శ్రీధర్, పల్లపోతు మురళీ, గానుగుల కిషోర్‌బాబు, నీలి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు

గుడ్లవల్లేరు : లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో శుక్రవారం అంగలూరు బాలికోన్నత, బాలుర హైస్కూల్‌లో ఉచిత నేత్ర కంటి పరీక్షలు నిర్వహించారు. లయన్స్ మాజీ గవర్నర్ ఎ.ఆర్.కె చౌదరి ఆర్థిక సాయం అందించారు. 500 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 65 మందికి కళ్లజోళ్లు అవసమన్నారు. ఎ.ఆర్.కె చౌదరి వితరణతో ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో జగన్మోహనరావు, క్లబ్ అధ్యక్షుడు శశికళ, లయన్స్ మాజీ గవర్నర్ ప్రసాద్, కార్యదర్శి పెరుమాళ్ళు గుత్తికొండ సుబాష్ చంద్రబోస్, సూరపనేని పరందామయ్య పాల్గొన్నారు.

ప్రయాణించాలంటే భయమే..

● అధ్వాన రోడ్డుతో అవస్థలు ● రైతులు, ప్రజల ఆందోళన

(ఆంధ్రజ్యోతి - గుడివాడ రూరల్) : మండలంలో రహదార్లు అధ్వానంగా తయారయ్యాయి. గత పాలకులు పట్టించుకోకపోవడంతో ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి రావడంతో తమ వెతలు తీరుతారయన్న ఆశాభావంతో ఉన్నారు. గుడివాడ రూరల్ మండలం మోటూరునుంచి సెరిగొల్వేపల్లి వెళ్లే ఆర్ అండ్ బీ రోడ్డు గోతులమయం. ఈ రహదారి 5.5 కిలోమీటర్లు వేర అదే పరిస్థితి. నిత్యం రుద్రపాక, సెరిగొల్వేపల్లి, గుంటా కోడూరు తదితర గ్రామాల నుంచి వందలాది మంది ప్రజలు, చేపల చెరువుల రైతులు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి మోకాళ్లకుపైగా గుంతలు పడటంతో రాత్రి సమయంలో ప్రయాణాలు చేయాలంటే భయపడుతున్నారు. చేపల, రొయ్యల చెరువుల మేత తీసుకెళ్లేటప్పుడు మధ్యలో వాహనాలు ఆగిపోవటంతో ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఈ ఐదు కిలోమీటర్లు విద్యుత్ సరఫరా లేకపోవటంతో బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నామని వాహనచోదకులు అంటున్నారు. ఎక్కడ గుంత ఉందో, ఎక్కడ మెరక ఉందో తెలియక ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవటం లేదని సెరిగొల్వేపల్లి గ్రామస్థులు, గుంటా కోడూరు గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కూటమి ప్రభుత్వ ప్రజల ఇబ్బందులను గుర్తించి రహదారులను అభివృద్ధి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం

గొల్వేపల్లి, మోటూరు 5.5 కిలో మీటర్ల మరమ్మతుల కోసం రూ.50 లక్షలతో ప్రతిపాదనలు పంపాం. ఉన్నతాధికారుల నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం.

ఆర్ అండ్ బీడీఈ శ్రీనివాసరావు



గోతులతో నిండిన శెరిగొల్వేపల్లి ఆర్‌అండ్‌బి రహదారి

కనీసం నడవలేము..



మోటూరు నుంచి సెరిగొల్వేపల్లి రహదారి అత్యంత అధ్వానంగా ఉంది. కనీసం ద్విచక్ర వాహనాలు కాదు కదా.. నడవలేని పరిస్థితి నెలకొంది. ఎవరికైనా అనారోగ్యం బారినపడితే అసుపత్రికి తీసుకెళ్లడం అసంభవం. అధికారులు స్పందించి కనీసం మరుమ్మతులకు నిధులు మంజూరు చేయాలి.

-తేళ్ల సుబ్బారావు

మరమ్మతులు చేయండి



రహదారి పెద్ద, పెద్ద గోతులు పడ టంతో వర్షపునీరు నిలిచి ప్రయాణం చే యాలంటే భయంగా ఉంది. చేపల చెరువు రైతులు చెరువుల వద్దకు వెళ్లాలంటే నరక ప్రాయంగా ఉంది. అధికారులు, పాలకులు కనీసం మరమ్మతులు చేసి ఇబ్బం దులు తొలగించాలి.

-మాగంటి వెంకన్న, గ్రామస్థుడు

సీసీరోడ్లకు భూమి పూజ

గుడివాడరూరల్, అక్టోబరు 25, (ఆంధ్ర జ్యోతి) : గుడివాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. చౌటపల్లిలో 41 లక్షలతో ఆరు సీసీ రోడ్లు, ఒక ఫిల్టర్ బెడ్ నిర్మాణానికి రావి, కామేపల్లి తులసీబాబు శుక్రవారం భూమి పూజ చేశారు. మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ, ప్రతీ గ్రామంలో రహదారుల నిర్మాణానికి, తాగునీటికి అత్యంత ప్రాముఖ్యతనిస్తున్నట్లు తెలిపారు. ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు కామేపల్లి తులసీబాబు మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలోనే అభివృద్ధిలో ముందుంచుతామన్నారు. గుడివాడ నియోజకవర్గంలో మౌలిక వసతులకల్పనకు నిధులు ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు ఆధ్వర్యంలో తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో అట్లూరి వెంకట రమణ ప్రసాద్, సర్పంచ్ వెలగలేటి రమ్య, వాసే మురళీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఏఈ వల్లభనేని సూరిబాబు, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహనరావు, నిమ్మగడ్డ సత్యసాయి పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న తులసీబాబు

ముస్లిం శ్మశానవాటిక అభివృద్ధి పనులు

గుడివాడ, అక్టోబరు 25, (ఆంధ్రజ్యోతి) : గుడివాడ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కృషి చేస్తున్నారని, రూ.37లక్షలతో ముస్లిం శ్మశానవాటిక అభివృద్ధి పనులను ప్రారంభించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కార్మికనగర్‌లో ముస్లిం శ్మశానవాటిక(కబ్రిస్తాన్) అభివృద్ధి పనులకు ముస్లిం సాంప్రదాయప్రకారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వెనిగండ్ల ప్రత్యేకంగా దృష్టిసారించారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంకు మాజీఛైర్మన్ పిన్నమనేని బాబ్జీ, నాయకులు తులసీబాబు, రమేష్ చౌదరి, షేక్ ఇబ్రహీం, పోలాసి ఉమా, షేక్ జానీషరీఫ్, నిమ్మగడ్డ సత్యసాయి, జగన్మోహనరావు, మసీద్ జమాత్ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న రావి వెంకటేశ్వరరావు

ప్రగతి పథంలో గ్రామ పంచాయతీలు

పామర్రు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురయిన పంచాయతీలకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ ద్వారా అవి ప్రగతి పథంలో పయనిస్తాయని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ 5.02లక్షలతో చినపులిపాక గ్రామంలో నిర్మించే సీసీ రోడ్లకు భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక కవసతులకు కల్పించడం కోసమే కూటమి ప్రభుత్వం పల్లె పండుగకు శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వీరపనేని శివరామ్ ప్రసాద్, బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, ఉప్పులూరి గోపాలకృష్ణ, రెణుకారావు, లుక్కా వెంకటరమణ పాల్గొన్నారు.

గత పాలకుల అసమర్థ విధానాలతో తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు కూటమి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. టీడీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రోడ్ల నిర్మాణాలతో పాటు వంతెన నిర్మాణాలకు శ్రీకారం చుడుతున్నట్టు తెలిపారు. పల్లెపండుగను విజయవంతంగా పూర్తిచేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వల్లూరిపల్లి గణేష్, దాలిపర్తి ప్రసాద్, పానుగంటి సందీప్, కొత్తూరు శ్రీనివాసరావు, చాట్ల రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, బేతనబోట్ల సుబ్బారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

పారిశుధ్య నిర్వహణ పరిశీలన

గుడివాడ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి) : పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు పరిశీలించారు. పట్టణంలోని వార్డుల్లో పర్యటించి చెత్త సేకరణను పరిశీలించారు. చెత్త సేకరణకు 30క్లాప్ వాహనాలు వినియోగంలోకి వచ్చాయని తెలిపారు. 11, 16, 30, 35 వార్డుల్లో జరుగుతున్న గ్యాంగ్ వర్క్‌ను సందర్శించి వార్డుల్లో డ్రైన్‌ల క్లీనింగ్, పిచ్చిమొక్కలు, కాలువ పోగులను తొలగించారు. అనంతరం బంటుమిల్లి రోడ్డులోని పలు చికెన్ దుకాణాలను తనిఖీ చేశారు. వెటర్నరీ పాలీక్లినిక్‌కు సందర్శించారు. అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పారావు,పాల్గొన్నారు.

రక్తదాతకు అభినందన

గుడివాడ, అక్టోబర్25(ఆంధ్రజ్యోతి) : అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకోవాలని సామాజికవేత్త మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) కోరారు.శుక్రవారం స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం ముదినేపల్లి మండలం చిగురుకోటకు చెందిన సరోజిని కి రక్తం అవసరమవ్వడంతో ఆర్.కె వారియర్స్ సభ్యులు కరుణ్‌కుమార్ రక్తదానం చేశారు. రక్తదాతను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో చరణ్, శ్యాం, శివ, వారియర్స్ పాల్గొన్నారు.



గుడ్లవల్లేరులో..



గుడివాడలో..



పామర్రులో..

పశు పోషణను ప్రోత్సహించడమే లక్ష్యం

గుడ్లవల్లేరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : వడ్లమన్నాడులో 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని పశువైద్యాధికారిణి డాక్టర్ ఆర్.శ్రీవాణి ప్రారంభించారు. ఐదేళ్లకోసారి నిర్వహించే ఈ పశుగణన శుక్రవారం నుంచి 28 ఫిబ్రవరి 2025 వరకూ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గ్రామాల వారీగా పశువైద్య సిబ్బంది కోళ్లు, మేకలు, గొర్రెలు, ఆవులు, గేదెలు ఇలా సంఖ్యను ఆన్‌లైన్ చేస్తారన్నారు. గ్రామ ఉపసర్పంచ్ గరికపాటి రాంబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తోట చిన్నారి, పెన్నేరు రమేష్,గరికపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గుడివాడ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : పశుసంవర్ధక రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమాలను రూపొందిస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వగృహంలో శుక్రవారం 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వచ్చే సమయంలో గణన అధికారులకు సహకరించాలన్నారు. నాయకులు కామేపల్లి తులసీబాబు, పశుసంవర్ధక శాఖ డీడీలు సి.శ్రీనివాస్, పి.రత్నశ్రీ, నాయకులు జగన్మోహనరావు, పొట్లూరి కృష్ణారావు, కొత్త మురళీకృష్ణ, యార్లగడ్డ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

పామర్రు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో పశుసంతతిని వృద్ధి చసేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో కాటూరి సురేష్ అన్నారు. జమీగోల్వేపల్లిలో రైతులు చందోలు బాస్కరావు, కనుమూరి వియమ్మ, నిర్మిస్తున్న పశుల షెడ్‌లను శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశు పోషకులను ప్రోత్సహించే లక్ష్యంతో షెడ్‌ల నిర్మాణానికి ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. ఎన్ఆర్‌జీఎస్ పశుషెడ్ యోజన 2024 కింద యూనిట్‌కు రూ1.15లక్షల నుంచి రూ. 2.30 లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు జాబ్‌కార్డుతోపాటు సొంత పశువులున్నవారికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. దీనికి దరఖాస్తు చేసుకున్న పశు పోషకులకు 90శాతం రాయితీ ఇస్తుందన్నారు. మేకలు, గొర్రెలు, కోళ్ల షెడ్ల నిర్మాణం చేసుకోవచ్చునని సురేష్ అన్నారు.

నందివాడ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమం మండలంలోని ఇలపర్రు పంచాయతీ లక్ష్మీనరసింహాపురం మండల టీడపీఈ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లు లతశ్రీ, రమ్య మాట్లాడుతూ ఈ రోజు నుంచి 2025 ఫిబ్రవరి 28 వరకు మడలంలోని గ్రామాల వారీగా ఎన్యుమనేటర్లు ప్రతీ ఇంటిక తిరిగి ఒక్కొ వ్యక్తికి ఎన్ని గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు, కుక్కలు, కోళ్లు, పందులు ఉన్నాయో నమోదు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగవరపు బాబురావు, వెంకట రంగారావు, పమిడి అక్కారావు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఏడిఏ నిమ్మగడ్డ రమాదేవి

కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై అవగాహన

గుడివాడ రూరల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటానికి సివిల్ సప్లయిస్, వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి అన్నారు. లింగవరం ఆర్బీకేలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సివిల్ సప్లయిస్ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ఏవో బోలెం అనంతలక్ష్మి మాట్లాడుతూ మండలంలో వీఏఏలు, సివిల్ సప్లయిస్ అధికారులు పీపీసీలను త్వరగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వీఏ వి.అనిత తదితరులు పాల్గొన్నారు.



జనసేనలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న బూరగడ్డ

జనసేనలో చేరికలు

గుడివాడ : జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి కాలనీకి చెందిన కొమరాజు మణికుమార్, గుంటిరెడ్డి సోమేశ్వరబాబు, నరం దిలీప్‌కుమార్, కోన రమణ, మూగి సూర్య నారాయణ, రావడి దుర్గాప్రసాద్, పిల్లి తిరుపతి వెంకటేశ్వరరావు, టిడ్కో కాలనీకి చెందిన వరదా హరికుమార్, ససరూరపు ఉమా తదితరులు శుక్రవారం జనసేన పార్టీలో చేరారు. నియోజకవర్గ కార్యాలయంలో పార్టీలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు మజ్జి శ్రీనివాసరావు, గజేంద్ర, బట్టు రవికిరణ్, వేమూరి త్రినాద్, షేక్ మీరా షరీఫ్, దుర్గారావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.540





మర్యాదపూర్వకంగా చాగంటిని కలిసి మండలి

అవనిగడ్డ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావును అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. చాగంటిని శాలువాతో సత్కరించి, తాను రచించిన కృష్ణం వందే జీవనాధారం పుస్తకాన్ని బుద్ధప్రసాద్ బహూకరించారు.

రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు : డీఎస్పీ



బంటుమిల్లి పోలీస్‌స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ సుభానీ

బంటుమిల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామని, రహదారుల్లో హెచ్చరిక బోర్డులు, సూచికలు ఏర్పాటు చేస్తామని డీఎస్పీ ఎండీ అబ్దుల్ సుభానీ తెలిపారు. వార్షిక తనిఖీలో భాగంగా బంటుమిల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. గతంలో జరిగిన పలు కేసులపై వివరాలు సేకరించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారించేందుకు తగు చర్యలు తీసుకుంటునామన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఐ నాగేంద్ర ప్రసాద్, బంటుమిల్లి ఎస్సై గణేష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రాజుపేట సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం రాజుపేట సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఎం మచిలీపట్నం శాఖ అధ్యక్షుడు సిహెచ్. రాజేష్ మాట్లాడుతూ, విద్యుత్ ట్రూ అప్, సర్దుబాటు చార్జీల వల్ల ప్రజలపై పెనుభారం పడిందన్నారు. తక్షణం వాటిని రద్దు చేయాలన్నారు. సీపీఎం సీనియర్ నాయకుడు కొడాలి శర్మ, నగర కార్యదర్శి బి. సుబ్రహ్మణ్యం, నాగయ్య, కొడాలి సుజాత, సిహెచ్. అరుణకుమారి, బి. భవానీ, ఈడే రామారావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని మరింత బలోపేతం చేద్దాం



ఘంటసాలలో పార్టీ సభ్యత్వ నమోదుపై మాట్లాడుతున్న కనపర్తి శ్రీనివాసరావు

ఘంటసాల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొడాలిలోని ప్రసన్నాంజనేయస్వామి కల్యాణ మండపంలో పార్టీ సభ్యత్వ నమోదుపై సమావేశం జరిగింది. ఈనెల 26వ తేదీ నుంచి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో అవనిగడ్డ నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చౌదరిబాబు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, టీడీపీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, దిరిశం బాలకోటయ్య, పరిశె చలపతి, పరుచూరి సుభాష్ చంద్రబోస్, వేమూరి సాయి వెంకటరమణ, ముప్పనేని రవి ప్రసాద్, అయినపూడి భాను ప్రకాష్, గుత్తికొండ వరప్రసాద్, దిరిశం వెంకట్రావు, వీరంకి నాగరాజు, గాజుల శ్రీనివాసరావు, వెనిగళ్ల రామకృష్ణ ప్రసాద్, తుమ్మల నందేశ్వరరావు, బెల్లంకొండ అమలేశ్వరరావు, మిక్కిలినేని మధు, కుంపటి సుబ్బారావు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి



క్లస్టర్ సమావేశంలో బాబా ప్రసాద్, గోపు

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంత్రి కొల్లు రవీంద్ర కార్యాలయంలో క్లస్టర్ మీటింగ్ జరిగింది. ఏఏ గ్రామాల్లో పర్యటించి సభ్యత్వ నమోదు చేయాలో షెడ్యూల్ నిర్ణయించారు. పల్లపాటి సుబ్రహ్మణ్యం, పుప్పాల ప్రసాద్, అక్కుమహంతి రాజా, మరకాని సమతాకీర్తి, కుంచే నాని, పిప్పళ్ళ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

చల్లపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. మండల టీడీపీ సమావేశం అధ్యక్షుడు మోర్ల రాంబాబు అధ్యక్షతన ఎన్టీఆర్ పార్కులో శుక్రవారం జరిగింది. ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయంతం చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించేలా కృషిచేయాలన్నారు. ఇసుక సమస్యను పలువురు లేవనెత్తగా, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళతానని హామీఇచ్చారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, ఎంపీపీ విజయ రాధిక, సర్పంచ్ కృష్ణకుమారి, యార్లగడ్డ శ్రీనివాసరావు, షేక్ నబీఘోరి, నిడమానూరి దిలీప్‌కుమార్, గొరిపర్తి సుబ్బారావు, పరిశె మౌళి, కొడాలి మురళి, మల్లంపాటి శివరామకృష్ణ, షేక్ సిలార్ తదితరులు పాల్గొన్నారు. శ్రీనివాసరావును నేతలు ఘనంగా సత్కరించారు.

నాగాయలంకలో 27 నుంచి ...

నాగాయలంక : మండలంలోని ఆరు గ్రామాల్లో ఈనెల 27వ తేదీ నుంచి పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు తెలిపారు. సంగమేశ్వరం గ్రామ పార్టీ అధ్యక్షుడు ముక్తేశ్వరరావు, కమ్మనమోలు గ్రామ పార్టీ అధ్యక్షుడు కోలా వెంకటేశ్వరరావు, భావదేవరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్, చోడవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరివేళ్ల నాగరాజు, నంగేగడ్డ గ్రామపార్టీ అధ్యక్షుడు తాడేపల్లి పాపారావు, మర్రిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు బండ్రెడ్డి శ్రీనివాసరావు 27న ఆయా గ్రామాల్లోని కేడర్‌ని సమన్వయం పరచి సభ్యత్వాన్ని మొదలు పెడతారన్నారు.

ఇసుక తవ్వకాలకు అనుమతులు లేవు

మోపిదేవి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కృష్ణానది పరివాహక ప్రాంతం సీఆర్‌జడ్ పరిధిలో ఉన్నందున ఏ విధమైన ఇసుక తవ్వకాలకు అనుమతులు లేవని తహసీల్దార్ ఎం.శ్రీవిద్య తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు గుర్తించి రీచ్‌లలో ఉచితంగా ఇసుక తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఇసుక తవ్వకాలు, ఎద్దుల బండ్ల ద్వారా కూడా ఇసుక రవాణా చేయటం చట్టరీత్యా నేరమని తెలిపారు. తవ్వకాలు సాగించి రవాణా చేస్తున్నట్లు గుర్తించినట్లైతే కఠిన చర్యలు తీసుకోవటంతో ఓల్టా యాక్ట్ అమలు చేయాల్సి వస్తుందన్నారు. ఎస్సై సత్యనారాయణ, వీఆర్వో బి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఇరిగేషన్ ఇన్‌చార్జి డీఈఈగా వెంకటేశ్వరరావు



అవనిగడ్డ రూరల్ అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : పులిగడ్డ జలవనరుల శాఖ అధికారిగా శుక్రవారం పులిగడ్డ వెంకటేశ్వరరావు ఇంచార్జ్ డిఈఈగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన దాదాపు దశాబ్దంన్నర కాలంగా ఉద్యోగం నిర్వహించారు. ఇటీవల మోపిదేవి డ్రైనేజీ ఏఈగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇరిగేషన్ డిఈగా పని చేసిన రావెళ్ల రవికిరణ్ విజయవాడకు బదిలీ కావటంతో ఆయన స్థానంలో పులిగడ్డ వెంకటేశ్వరరావు ఇరిగేషన్ డిఈగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సుజాత



విద్యార్థిని సుజాతను అభినందిస్తున్న ఎంఈవో రామదాసు

నాగాయలంక, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : జగ్గయ్యపేటలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో తలగడదీవి జడ్పీ పాఠశాల పదో తరగతి విద్యార్థిని కొక్కిలిగడ్డ సుజాత ప్రతిభ చూపింది. ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సుజాత, ఈ నెల 27 నుంచి 29 వరకు అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగే పోటీల్లో పాల్గొంటుందన్నారు. సుజాతను ఎంఈవో టివిఎం.రామదాసు, సిహెచ్.సుబ్బారావు, బండ్రెడ్డి శివరామప్రసాద్, పాఠశాల విద్యాకుటుంబం, గ్రామ పెద్దలు అభినందించారు.

పారిశుధ్య కార్మికులకు పరికరాల పంపిణీ

పెడన, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజారోగ్యాన్ని కాపాడే పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యం పట్ల కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ ఎం.గోపాలరావు అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సహకారంతో శుక్రవారం పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య సంరక్షణ పరికరాలు పంపిణీ చేశారు. కౌన్సిలర్ కటకం ప్రసాద్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, మునిసిపల్ మాజీ వైస్‌చైర్మన్ పూలబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మెప్మా బజార్‌లో స్టాల్స్‌ను పరిశీలిస్తున్న నాయకులు

మహిళా సాధికారిత సాధనకు మెప్మా బజార్‌లు దోహదం

పెడన, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు మెప్మా బజార్‌లు దోహదపడతాయని చైర్‌పర్సన్ కటకం నాగకుమారి అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో పెడన మునిసిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను శుక్రవారం నాగకుమారి, కమిషనర్ ఎం. గోపాలరావు ప్రారంభించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ, మహిళా సాధికారిత సాధనకు మెప్మా బజార్‌లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన వివిధ ఉత్పత్తులను ప్రదర్శించారు. మెప్మా టీఎంసీ భోగేశ్వరరావు, మాజీ వైస్‌చైర్మన్ రహమాన్‌బేగ్, కౌన్సిలర్ గరికము క్కు చంద్రబాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, కోమట్ల అనిల్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



హమీద్ సాహెబ్, మన్నాన్ సాహెబ్‌లను సత్కరిస్తున్న రహీం

ఉమ్రా యాత్ర విజయవంతం కావాలి

గూడూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : గూడూరు జామియా మసీద్ మౌజన్ అబ్దుల్ హమీద్ సాహెబ్, మన్నాన్ సాహెబ్‌ల ఉమ్రా యాత్ర విజయవంతం కావాలని జామియా మసీదు అధ్యక్షుడు ఎం.ఏ.రహీం (ఖాజా) అన్నారు. ఉమ్రా యాత్రకు వెళుతున్న హమీద్ సాహెబ్, మన్నాన్ సాహెబ్‌లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. మసీద్ సెక్రటరీ ఎం.ఏ.సలీం, ట్రెజరర్ ఎండీ బషీర్, హఫీజ్, ఎండీ షోయబ్, ఇమామ్ జమాల్ బేగ్ సాహెబ్, ఎస్ఏ బేగ్, ఎండీ ఇస్మాయిల్, అబ్దుల్ సమద్, నూరుల్లా, ఎజాస్, నాసిర్, నిర్గన్‌షా, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థి హత్య కేసులో మూడేళ్ల జైలు

చల్లపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : తీవ్ర కలకలం సృష్టించిన చల్లపల్లి బీసీ హాస్టల్ విద్యార్థి దాసరి ఆదిత్య హత్య కేసులో ముద్దాయికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. చల్లపల్లి జడ్పీహైస్కూల్ ఆవరణలోని బీసీ వసతి గృహంలో ఆదిత్య అనే విద్యార్థిని 2019 ఆగస్టు నెలలో సహచర విద్యార్థి బ్లేడుతో గొంతుకోసి హత్య చేశాడు. ఆగస్టు 6న తేదీ ఉదయం ఆదిత్య హాస్టల్ బాత్‌రూమ్‌లో శవమై రక్తపు మడుగులో పడిఉండటం, హాస్టల్ విద్యార్థి హత్యోదంతం అప్పట్లో తీవ్ర కలకలం సృష్టించింది. హత్యకేసును నాటి ఎస్సై పి.నాగరాజు నమోదు చేయగా, సీఐ ఎస్.వెంకట నారాయణ దర్యాప్తు చేశారు. ముద్దాయి (మైనర్)పై నేరం రుజువు కావటంతో మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ విజయవాడ సెకండ్ మెట్రోపాలిటన్ కోర్టు, జువైనల్ జస్టిస్ బోర్డు న్యాయమూర్తి జస్టిస్ కె.మాధవీదేవి తీర్పునిచ్చారు. ముద్దాయిని విశాఖపట్నం జువైనల్ హోమ్‌కు తరలించినట్లు చల్లపల్లి ఎస్సై పి.ఎస్‌వి. సుబ్రహ్మణ్యం తెలిపారు.

డయల్ యువర్ డీఎం నేడు

అవనిగడ్డ, అక్టోబరు 25 (ఆంధ్ర్యతి) : అవనిగడ్డ ఏపీఎస్ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు. శనివారం ఉదయం గం.11.30 నుంచి 12.30 మధ్య ప్రయాణికులు తమ ప్రయాణ అవసరాలు, సమస్యలపై సూచనలు ఫోన్ చేసి తెలియజేయాల్సిందిగా కోరారు

గూడూరు వ్యవసాయాధికారిగా ఆంజనేయకుమార్



గూడూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : గూడూరు మండల వ్యవసాయాధికారిగా కె. ఆంజనేయకుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో పాడి పంటలు మాసపత్రిక విభాగంలో పనిచేస్తూ ఏవోగా ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఏవో శివప్రసాద్ గుంటూరు వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

వైభవంగా గ్యార్మీ షరీఫ్

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం వైజ్‌మెన్ క్లబ్ ఆధ్వర్యంలో గ్యార్మీ షరీఫ్ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ పీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో డాక్టర్ నాగలింగం నాగేశ్వరరావు, సయ్యద్ బాజీ, నితిన్, షేరాలి, ఇస్మాయిల్, సుబ్బారావు, షారూఖ్, లక్ష్మి పాల్గొన్నారు. వక్తలు గ్యార్మీ షరీఫ్ ప్రాముఖ్యతపై ప్రసంగించారు.



యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

మోపిదేవి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : కూరగాయల పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ సుధారాణి అన్నారు. ఉత్తర చిరువోలులంకలో కూరగాయల పంటల సాగు - యాజమాన్య పద్ధతులపై ఆమె రైతులకు శిక్షణ నిర్వహించారు. శాస్త్రవేత్తలు యశ్వంత్ కుమార్, డా.మంజువాణి, నవీన్ కుమార్, ఏవో హెబ్సిబా రాణి, రైతులు పాల్గొన్నారు.